విజయ సింధూరము
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులములు ౩-౦-౦
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు: ఏలూరు

ఆంధ్రపత్రిక.

316837

"యెకో" బ్యాటరీ రేడియోల
బ్యాటరీలతో సహా రెడీగా ఉన్నవి
మరియు "యెకో" కరెంటు రేడియోల
టేబిలు, సీలింగ్ ఫ్యాన్లు, మోటర్లు
దొరకును.
రావు అండ్ మూర్తి,
3-వ లైను, అరండల్ పేట,
గుంటూరు.

The Andhra Patrika, Madras, { Regd No. 1118. Vol. 84 No 57 THURSDAY 5th JUNE 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

బ్రిటిష్‌ప్రభుత్వ నూత్న పథకం: ఐక్యభారతదేశానికి స్వస్తి

గడువు తేదీకి ముందుగానే భారతదేశంనుంచి నిష్క్రమణ

ఈ సంవత్సరమే అధినివేశప్రతిపత్తి చేకూరగలదని కామన్సులో అట్లీ ప్రకటన

లండన్, జూన్ 3: భారతరాజ్యాంగ సమస్యాపరిష్కారానికై నాయకులకు బ్రిటిషుప్రభుత్వం ప్రతిపాదించిన పథకాన్ని వెల్లడిస్తూ ప్రధాని అట్లీ యిన్వాళ కామన్సుసభలో ఒక ప్రకటన చేశాడు. ముందేర్పడబోయే ఒకటి లేదా రెండు భారతప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తిని కల్పిస్తూ బ్రిటిషుప్రభుత్వం సూచించిన పథకాన్ని కాంగ్రెసు లీగు సిక్కుప్రతినిధులు ఆమోదించాయని అట్లీ వెల్లడించాడు. అట్లీ యీ విషయాన్ని వెల్లడించగానే సభలో బ్రహ్మాండమైన హర్షధ్వానాలు చెలరేగాయి.

అధికారదత్తతకు సంబంధించిన బ్రిటిషు ప్రభుత్వ పథకాన్ని ప్రకటిస్తూ అట్లీ యిలా అన్నాడు: "భారతదేశానికి అంతిమ రాజ్యాంగవ్యవస్థను తామే నిర్మించడానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదని బ్రిటిషు ప్రభుత్వం స్పష్టంగా చెప్పదలచింది. భారతదేశానికి ఉచితమైన రాజ్యాంగవ్యవస్థను నిర్మించుకొనే బాధ్యత భారతీయులదే. అంతేగాదు ఐక్యభారతావని నలిపివేసే వివిధ సంఘాలమధ్య రాయబారాలు జరగడానికి యీ పథకం అవకాశంలేకుండా చేయలేదు.

ప్రస్తుత మేర్పడిఉన్న రాజ్యాంగపరిషత్తే భారత రాజ్యాంగ విధానాన్ని నిర్మించాలా? లేక యీ రాజ్యాంగపరిషత్తులోపాల్గొనకుండాఉండే ప్రాంతాలకు మరియొక రాజ్యాంగపరిషత్తును సృష్టించాలా? అనే సమస్యను ప్రజాభిప్రాయానుగుణంగా పరిష్కరించడానికి తాము ప్రతిపాదించిన పథకమే ఉత్తమ సాధనమని బ్రిటిషుప్రభుత్వం విశ్వసించింది. ఈ సమస్య పరిష్కృతమైన అనంతరం, యే ప్రభుత్వానికి లేదా ప్రభుత్వాలకు అధికారాన్ని దత్తంచేయాలనే విషయాన్ని నిర్ణయించడం సుసాధ్యమౌతుంది.

బెంగాలు పంజాబురాష్ట్ర శాసనసభలు ద్వివిధ భాగాలుగాఅంటే ఒకటి ముస్లిం మెజారిటీ జిల్లాలకు ప్రాతినిధ్యం వహించేది రెండవది మిగతా ముస్లిమేతర ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించేదిగా సమావేశపర్చబడతాయి. ప్రతి శాసనసభలోనూ రెండుభాగాలకు చెందిన ప్రతినిధులు వేరువేరుగా సమావేశమవుతారు. తమ రాష్ట్రం విభక్తం కావాలా, లేక అవిభక్తంగా ఉండాలా అనే సమస్యను నిర్ణయించే విషయంలో ప్రతిఒక ప్రతినిధికి ఓటింగు అధికార మివ్వబడుతుంది. శాసనసభలోని యీ రెండు భాగాలలో యే ఒక భాగమైనా సాధారణ మెజారిటీతో రాష్ట్రవిభజనకే తీర్మానించిన పక్షంతో, రాష్ట్రవిభజన జరుగుతుంది. తత్ఫలితంగా విభజనకు అవసరమైన యేర్పాట్లన్నీ సిద్ధం చేయబడతాయి. పిలైనంత త్వరగా అధికారాన్ని తమపరంచేయాలని ప్రధాన భారత రాజకీయపక్షాలు వ్యక్తంచేస్తున్న ఆంకాక్షపట్ల బ్రిటిషు ప్రభుత్వం సానుభూతి ప్రదర్శిస్తోంది. లోగడ నిర్ణయించుకొన్న గడువుకు ముందుగానే, సర్వస్వతంత్రప్రభుత్వం లేదా ప్రభుత్వాలను యేర్పాటుచేసి దానికి లేక వాటికి 1948 జూన్‌లోగానే అధికారాన్ని అప్పగించి భారతదేశంనుంచి వైదొలగడానికి బ్రిటిషు ప్రభుత్వం సుముఖంగాఉన్నది. బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన ఫలితంగా జరిగే నిర్ణయాల ననుసరించి యేర్పడబోయే ప్రభుత్వానికి లేదా ప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తి ప్రాతిపదికపై అధికారాన్ని దత్తంచేయడానికిగాను అవసరమైన శాసనాన్ని పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించుటకు బ్రిటిషుప్రభుత్వము సంకల్పిస్తోంది. తమతమ ఆధిపత్యాల క్రిందఉన్న భారతభాగాలు బ్రిటిషుకామన్వెల్తులో కలసి ఉండాలా? లేక విడిపోవాలా? అనే సమస్యను సక్రమంగా తేల్చుకొనే విషయంలో ఉభయరాజ్యాంగపరిషత్తులకు ఉన్న హక్కుకు బ్రిటిషు ప్రభుత్వపథకం అభ్యంతరకరంగా ఉండదు.

ప్రస్తుత మేర్పడిఉన్న రాజ్యాంగపరిషత్తు కార్యకలాపాలకు అవరోధం కల్పిం

4 వ పేజీ చూడుడు

ఏ. ఐ. సి. సి జూన్ 14,15 తేదీలన సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 3: అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ సమావేశం న్యూఢిల్లీలో జూన్ 14, 15-వ తేదీలన జరుగుతుంది. కాంగ్రెస్ కార్యవర్గం ఈరోజు మూడుగంటలనేపు సమావేశమైంది తిరిగి రేపు సాయంత్రం 3 గంటలకు సమావేశమవుతుంది.

వైస్రాయి: భోపాల్ నవాబ్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 3: నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాల్ నవాబ్‌గారిని సంస్థాన రాయబారాల కమిటీకి చెందిన మిగతా సభ్యులను వైస్రాయి తన భవనంలో ఈ సాయంత్రం 4 గంటలకు కలుసుకున్నారు. బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనాంశాలను వీరికి లార్డ్ మౌంటు బాటెన్ తెలియజేశాడు. వీరి సమావేశం గంటన్నరసేపు జరిగింది.

వచ్చే 8 వారాల్లోగా పార్లమెంటులో శాసన ప్రతిపాదన

భారతదేశాన్ని స్వయంపరిపాలకమైన రెండు ఆధినివేశరాజ్యాలకింద ఏర్పాటు చేసేనిమిత్తం, బ్రిటిషుప్రభుత్వం అందుకు అవసరమైన శాసనప్రతిపాదనను వచ్చే 8 వారాలలోగా పార్లమెంటులో ప్రవేశపెడుతుందని తెలుస్తున్నది. హిందూస్తానుకూ పాకిస్తానుకూ వేర్వేరుగా గవర్నర్ జనరల్‌లు ఉండడం అవసరమనికూడా అనుకుంటున్నాము.

రెండవరాజ్యాంగ పరిషత్తు స్థాపన

పంజాబ్, బెంగాల్ విభజనసమస్యపై ఆయారాష్ట్రశాసనసభ్యులకు నిర్ణయాధికారం

న్యూఢిల్లీ, జూన్ 4: భారతదేశ రాజ్యాంగసమస్యా పరిష్కారనిమిత్తం బిటిష్‌ప్రభుత్వం తయారుచేసిన నూత్నపథకాన్ని గతరాత్రి ప్రకటించారు. ఈ పథకానికి ఉపోద్ఘాతంగా వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటన్ రాత్రి 7 గంటలకు ఢిల్లీ రేడియోలో ప్రసంగిస్తూ ఏ పరిస్థితులలో ఈ కొత్తప్రతిపాదనలను తాము తయారుచేయవలసివచ్చింది విశదీకరించాడు. వైస్రాయి ఉపన్యాసం పూర్తికాగానే, నెహ్రూ, జిన్నా, బలదేవ్‌సింగ్‌గారలు ప్రసంగించారు.

బ్రిటిష్‌ప్రభుత్వ ప్రకటనలోని అంశాలు:

"సాధ్యమైనంత త్వరలో అధికారదత్తత జరగడం అవసరమని భారతదేశ ప్రముఖ రాజకీయ పక్షాలు పదే పదే కోరుతూ వచ్చినవి. ఈ కోరికపట్ల బ్రిటిష్ సార్వభౌమ ప్రభుత్వం సంపూర్ణ సానుభూతిని కలిగివున్నది; 1948 జూన్ గడువుకు ముందుగానే స్వతంత్రభారత ప్రభుత్వానికిగాని, ప్రభుత్వాలకుగాని అధికారం అప్పగింతపెట్టేటందుకు బ్రిటిష్‌ప్రభుత్వం ఇష్టపడుతున్నది.

భారతీయుల కోర్కెను అతి శీఘ్రకాలంలో సఫలీకృతం చేయడానికి ఆచరణ సాధ్యమైన పద్ధతి ఒకటే వున్నది. అధినివేశప్రతిపత్తిని ప్రాతిపదికగా పెట్టుకొని ఒక ప్రభుత్వానికిగాని, లేక రెండు ప్రభుత్వాలకుగాని ఈ సంవత్సరమే అధికారాన్ని దత్తతచేయడానికి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో శాసనాన్ని ప్రతిపాదించడమే ఈపద్ధతి. బ్రిటిష్‌ప్రభుత్వం ఇట్టి శాసనాన్ని ప్రవేశపెట్టవలెనని ఉద్దేశిస్తున్నది."

ప్రజాభిప్రాయంద్వారా జరిగే నిర్ణయాలు:

ఉభయప్రాంతాలకూ రాజ్యాంగాలు ప్రస్తుతం పనిచేస్తున్న రాజ్యాంగపరిషత్తులోనే తయారుకావలెనా, లేక ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనని ప్రాంతాలకు మరొక పరిషత్తును ఏర్పాటు చేయవలెనా అనే సమస్యను ప్రజాభిప్రాయం ద్వారానే నిర్ధారణచేయవలసి వుంటుంది. ఈ విషయం తేలినతర్వాతగాని అధికారాన్ని ఒక ప్రభుత్వానికి అప్పగించరచూ, లేక రెండు ప్రభుత్వాలకు అప్పగించడమా అనేవిషయం స్పష్టపడదు.

పంజాబు, బెంగాల్ రాష్ట్రాల భవిష్యత్తు:

పంజాబు, బెంగాలు రాష్ట్రాలలో ముస్లిములు అధికసంఖ్యాకులైవున్న జిల్లాలకు చెందిన శాసనసభ్యులు, తదితర జిల్లాలకు చెందిన శాసనసభ్యులు ఏ రాష్ట్రంవారు ఆ రాష్ట్రంలో విడివిడిగా సమావేశమై తమరాష్ట్రాలను విభజించవలెనో, లేదో మెజార్టీ వోటుద్వారా నిర్ణయించుకోవాలి. ఏ ఒక వర్గానికిచెందిన శాసనసభ్యులు కోరినా రాష్ట్రవిభజన ఏర్పడుతుంది.

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర భవిష్యత్తు:

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర భవిష్యత్తును ఆ రాష్ట్ర ప్రస్తుత శాసనసభ వోటర్లలో 'రిఫరెండం'ను ఆమలుపరచడం ద్వారా నిర్ణయించడమవుతుంది. వోటర్ల అభిప్రాయాన్ని తీసుకొని ఆరాష్ట్రం ఏ రాజ్యాంగపరిషత్తులో చేరుతుందో నిర్ధారణ చేస్తారు. 'రిఫరెండం' వ్యవహారకాండను రాష్ట్రప్రభుత్వంలో జరిపే సంప్రదింపులద్వారా స్వయంగా వైస్రాయే అధ్వర్యం వహించి సాగిస్తారు.

బ్రిటిష్ బెలూచిస్థాన్ అభిమతం ఏమిటో తెలుసుకోడానికి అవకాశం ఇస్తారు.

బెంగాల్ విభజన అనివార్యమైనట్లయితే, అస్సాంలోని సిల్హెట్ జిల్లా తూర్పుబెంగాలులో చేరేదీ చేరందీ. గవర్నరు జనరల్ 'రిఫరెండం' ద్వారానే నిర్ణయిస్తాడు. తూర్పుబెంగాలు ఒప్పుకుంటేనే సిల్హెట్‌ను దానిలో చేర్చడమవుతుంది.

ఈ ప్రతిపాదనలు కేవలం బ్రిటిషు ఇండియాకు మాత్రమే వర్తిస్తవని, స్వదేశసంస్థానాలయెడల తమ వైఖరిలో మార్పేమీ లేదనీ కూడా బ్రిటిషుప్రభుత్వం ఖండితంగా చెబుతున్నది. భారతదేశం ఏ రాజ్యాంగాన్ని అనుసరించవలసిందీ నిర్ణయించే ఉద్దేశం తమ కేమాత్రం లేదనీ, అది కేవలం భారతీయులకు సంబంధించిన వ్యవహారమనీ కూడా స్పష్టపరుస్తున్నది. ఉభయప్రజలూ ఐక్యభారతదేశస్థాపనకు రాయబారాలు జరుపుకోదలచుకుంటే ఈ కొత్తప్రతిపాదనలు ఏవిధంగానూ బాధించవని విశదపరుస్తున్నారు.

[ప్రతిపాదనల పూర్తిపాఠం విడిగా 3 వ పేజీలో ప్రకటింపబడింది]

అధికారప్రదానం ఈ సంవత్సరమే

వైస్రాయి మౌంటుబాటను స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 4: "బ్రిటను భారతదేశాన్ని నిశ్చయంగా విడిచి వెళ్లిపోతుంది. 1948 జూనులోపల, వీలైతే ఈ సంవత్సరాంతంలోనే సంపూర్ణంగా అధికారదత్తత జరుగుతుందని నేను హృదయపూర్వకంగా చెప్పుతున్నాను. ఇది ఎంతమాత్రమూ అసత్యంగాదు."

అని వైస్రాయి లార్డు మౌంటుబాటెను ఈ ఉదయం పత్రికా విలేఖరుల సమావేశంలో ఉద్ఘాటించాడు.

తర్వాత వైస్రాయి దాదాపు రెండుంపావు గంటలసేపు కొన్ని ప్రశ్నలకు సమాధానాలిచ్చాడు. ఈసమావేశం రాజ్యాంగ పరిమార్పుచేయడంలో సమాచార శాఖామంత్రి సర్దార్ వల్లభాయిపటేల్ పర్యవేక్షణ క్రింద జరిగింది. లార్డ్ ఇస్మే, సర్ ఎస్. బి. బెన్నీలుకూడా ఇందులో పాల్గొన్నారు.

"బ్రిటిషువారిని ఎప్పుడు వెళ్లమంటే అప్పుడు వెళ్లిపోతారు. ప్రస్తుతం వారిక్కడ భిన్నవర్గాలవారికి సహాయం చెయ్యడానికిమాత్రమే ఉన్నారు. ఇంతకుమించి వారికి మరేపనీ లేదు" అని వైస్రాయి తన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించాడు.

చివరకు వైస్రాయి సంక్షిప్తంగా క్రితం రాత్రి ప్రకటన ఎందుకు చెయ్యవలసి వచ్చిందో సింహావలోకనం చేసి వివరిస్తూ

(2 వ పేజీ చూడుడు)

వైస్రాయి మౌంట్‌బాటన్

దేశవిభజన జరిగినా ఉభయ రాజ్యాలు సఖ్యతతోవుండవచ్చునట

విలేఖరులసభలో లిస్టోవెల్ ప్రకటన

భారతీయులు కోరితే సరిహద్దు నిర్ణయసంఘంలో విదేశీయులకు స్థానం

లండన్, జూన్ 3: భారతప్రజల అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికి కనిపిస్తున్న మార్గాలలో బలప్రయోగాన్ని మినహాయిస్తే, ప్రభుత్వ పథకం ఒక్కటే ఇక మిగిలిన సాధనోపాయమని, ఇంతకుమించి అసలు మార్గాంతరమనేది కనిపించడం లేదనీ, స్టేట్ కార్యదర్శి లార్డు లిస్టోవెల్ నేటిరాత్రి పత్రికా రచయితలతో సంభాషిస్తూ అన్నాడు.

ఇవాళరాత్రి ఇండియా ఆఫీసువద్ద జరిగిన సామ్రాజ్య పత్రికా ప్రతినిధుల యొక్కయు భారతీయ పత్రికా రచయితల యొక్కయు సమావేశంలో లార్డు లిస్టోవెల్ ప్రభుత్వపు యొక్క నూతన పథకాన్ని విపులీకరించి దానికి తన వ్యక్తిగత వ్యాఖ్యానం ఏమిటో చెప్పాడు.

ఉష్ణోగ్రత 90 డిగ్రీలుండి విపరీతంగా ఉక్కపోస్తూ ఉన్నందున లార్డు లిస్టోవెల్ కోటుకూడా తీసేసి కూర్చున్నాడు; సమావేశం జరిగినంతసేపూ మొహంతుడుచుకుంటున్నవాడు తుడుచుకుంటున్నట్లే ఉన్నాడు.

లార్డు లిస్టోవెల్ ఇలా అన్నాడు:

"మేము ఇది రాజీకి వీలుగా చూపించిన మధ్యేమార్గం అయి ఉండడంచేత ఏపక్షానికీ ఈ పథకం సంపూర్ణ సంతృప్తి కలిగించలేదు.

భారతదేశం స్వయంపరిపాలనా యాత్రలో అఖరుఘట్టాన్ని చేరుతోబోతున్నది. భారతదేశం తన యాత్రను జయప్రదంగా కొనసాగించగలదనీ, మత సంఘర్షణల మూలంగా సంభవిస్తున్న దారుణ బాధల నుండి యాతనలనుండి భారతదేశం బైట పడగలదనీ బ్రిటిషు ప్రజలు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు." హిందూస్తాన్ పాకిస్తాన్‌లకు అభ్యంతరం లేకపోయినట్లయితే ఉభయ రాజ్యాలూ కలిపి ఒకే గవర్నర్ జనరల్‌ను నియమించడం జరగవచ్చునని లిస్టోవెల్ అన్నాడు. అయితే గవర్నర్ జనరల్‌గా ఎవరు నియమించబడాలి అన్న విషయం మీద పాకిస్తాన్, హిందూస్తాన్‌లు ఏకాభిప్రాయానికి రాలేనిపక్షంలో రెంటికి విడివిడిగానే గవర్నర్ జనరల్‌లను నియమించడం జరగవచ్చునని చెప్పాడు.

"విభజనవల్ల ఒనగూడే మేళ్లేమిటో విభజన జరిగిన తరువాత ఇప్పటికంటె విస్పష్టంగా తెలుస్తవి. ఒకదానికొకటి సరిహద్దుపాడుగునా ఆనుకొనిఉన్న భిన్న రాజ్యాలుకూడా సంపూర్ణ సామరస్యంతో సఖ్యతగా జీవించడం సంభవమే; ఇందుకు చరిత్రలో అనేక దృష్టాంతాలుఉన్నవి. అమెరికా కెనడాలను ఇందుకు అదర్శప్రాయమైన ఉదాహరణగా పేర్కొనవచ్చును. హిందూస్తాన్ పాకిస్తాన్ రాజ్యాలు బ్రిటిషు కామన్వెల్తులో ఎక్కువ కాలం ఉండకపోవచ్చును. కాని ఉన్నంత కాలము అయినా, ప్రపంచశాంతి భద్రతల రక్షణలో బ్రిటిషు కామన్వెల్తుపు హిందూస్తాన్ పాకిస్తానుల అండ లభించగలదు. మారప్రాచ్య ప్రజాస్వీకంలో స్వాతంత్ర్య పిపాస పురోగమన వాంఛ నూతనోత్తేజంతో విజృంభిస్తున్న ఈ తరుణంలో ప్రపంచ శాంతి భద్రతల రక్షణకు హిందూస్తాన్, పాకిస్తాన్‌ల చేదోడు ఎంతైనా అవసరం" పత్రికా రచయితలు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, భారతీయ సరిహద్దు నిర్ణయ సంఘంలో మిత్ర రాజ్య ప్రతినిధులు నియమింపబడవలసిన అయా పక్షాలు కోరితే యెడల, వారిని ఆహ్వానించడానికి అభ్యంతర మేమీ ఉండదని లిస్టోవెల్ ప్రభువు సమాధానం ఇచ్చాడు.

భారతసైన్యం భవిష్యత్తు

లండన్, జూన్ 3: కామన్సుసభలో అట్లీప్రకటన కాగానే భారతసమస్యపై ప్రతిపక్షసభ్యులు అనేకప్రశ్నలు వేసిరి. అందరికీ అపరిమితాందోళన కారణమవుతున్న భారతసైన్య భవిష్యత్తు విషయమై ఏమైనా ప్రకటనచేస్తారా అని కన్సర్వేటివ్ సభ్యుడు కలనల్ డంకన్ ప్రశ్నించాడు. యావత్తువిషయాన్నీ సమగ్రంగా విచారించనిదే తాను ఎట్టిప్రకటనా చేయలేనని, అనివిషయమై శ్రద్ధగా సమగ్రవిచారణ జరుగుతున్నదనీ అయినా భారతదేశంలో ప్రస్తావించక తానేమీ చెప్పలేనని ప్రధాని అట్లీ సమాధానం చెప్పాడు.

భారత రాజకీయపక్షాలు ఒక సమాధానానికి వచ్చి ఐక్యతవిషయమై ఇప్పటికంటే ఎక్కువ గాఢమైన వాంఛను ప్రకటిస్తే ఆ పరిస్థితులలో చేయవలసినవాటికి ఏమైనా ఏర్పాట్లు చేసినారా అని సీటర్ ఫ్రెమన్ ప్రశ్నిస్తే, అదేదో మరీముందుపు యాస్తున్నట్లున్నదని ప్రధాని జవాబు చెప్పారు.

బ్రిటిషు నిర్ణయానికి ఆమోదం

సరిహద్దు లీగు నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 3: బ్రిటిషుప్రభుత్వ నిర్ణయానికి ఆమోదాన్ని తెలియచేస్తూ వాయవ్యరాష్ట్ర శాసనసభలో లీగుపార్టీ నాయకుడు అబ్దుల్ కయూంఖాన్ ఇలా ప్రకటించాడు, బ్రిటిషు ప్రభుత్వ నిర్ణయం వాయవ్య రాష్ట్రంలో చాల సంతృప్తిని కలగజేసింది. పఠానుల ఆశయాలను తెలుసుకొనేందుకు చాల సంతృప్తికరమైన విధానాన్నది సూచించి, మేము కోరేవల్లా నిష్పాక్షికమైన న్యాయవిచారణ. ఇది ఈప్రకటన వల్ల లభ్యమైనది. దీనివల్ల వాయవ్య రాష్ట్రం పాకిస్తాన్‌లో చేరకుండా అడ్డుపడుతున్నందుకు రెడ్‌షర్ట్సువారు బాధ్యులని తేలుతున్నది. ఈ విచారణవల్ల అధ్వర్యుల జరగటంవల్ల కిందటి ఎన్నికల్లో వారు తీసుకు చాల అన్యాయంచేశారని స్పష్టపడుతున్నది.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ
1947 వ॥ జూన్ 5 గురువారం
సు॥ ద్వితీయ తె 5 22మూ రా 1 16వర్జ్య
ఉ 7. 21 ల 9-9 సు.
బ॥ తృతీయ జూన్ 6 శుక్రవారం
సు॥ తృతీయ24 0 పూపా రా4 49 వర్జ్యం
ప 12-5 ల 1 53 సు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ
గురువారము

అధికార వప్పగింత పథకము

రాజ్యాధికారమును భారతీయుల పరమొనర్చుటకు తాము అమలు జరుపదలచిన పథకమును బ్రిటిషుప్రభుత్వము ప్రకటించినది. దీని స్వరూపము అంతయు దాదాపు ఇదివరకే వెల్లడి అయినది. కాంగ్రెసు, నాయకులు దానిని ఆమోదించిరి. లీగు నాయకులు హర్షించిరి. ఇంతటితో దేశమున చెలరేగుచున్న అంతర్యుద్ధము అంతమొంది సామాన్య పౌరుని జైనందిన జీవితమునకు శాంతిభద్రతలు లభించుననుఆశకు ఆధారము ఏర్పడవచ్చును. కొన్ని రాష్ట్రములందు ప్రతిక్షణము అరిచేత ప్రాణము లుంచుకొని జీవించవలసిన దుర్భర దుస్థితి ఇంతటితో తొలగిపోగలదని నిట్టూర్పువిడువవచ్చునని అనుకొనవచ్చును. కాని భారత విభజన అనునది వాస్తవము కాబోవుచున్నదను అంశము అశేషభారత ప్రజాహృదయములకు శల్యముగా గ్రుచ్చుకొనక మానదు. ఇన్నాళ్లు దేశవిభజన ప్రస్తావన మాటవరసగా ఉంటూవచ్చినది. కాని ఇపుడది క్రియారూపము పొందుటకు మార్గము లేర్పడునరికి అశనిపాతముగా పరిణమించి ప్రజలందు ఒక నిశ్చేష్టతను కల్పించినది.

పండిత జవహరిలాలు నెహ్రూ ఈ పథకమును ఆమోదించవలసినదని దేశీయులకు విజ్ఞప్తిని చేసెను. విభజనకు స్వయంనిర్ణయ ప్రతిపత్తిని ప్రాప్తింపజేసి, కాంగ్రెసు మొదటినుండీ ఆశించిన అవిభాజ్య భారతదేశము, స్వతంత్రులైన ప్రజల ఇచ్ఛాపూర్వకమైన సమాఖ్య అను నన్నించి తమనిర్ణయమును సమర్థించెను. ఇది ఎంతవరకు సమంజస మనునది చర్చించుటకు ఇది తరుణము కాకపోవచ్చును.

కాని బ్రిటిషు ప్రభుత్వము అమలు జరుపదలచిన పథకన్యాయాన్యాయములు ఎటులు ఉన్నప్పటికీ తమ వెనుకటి మాటను తప్పరని నిస్సందేహముగ చెప్పనలసియున్నది. భారతీయులు తమ భవిష్యత్ రాజ్యాంగవిషయమున ఏకీభావము నకు రాలేదను కారణమున భిన్నపక్షముల వాదములను సమన్వయించుచున్నామని చెప్పి 16 మే ప్రణాళికను తెలియజేసిరి. దానిని వారేవిధముగ వ్యాఖ్యానించినప్పటికీ అది వారి తీర్పనుటకు సందేహము లేదు. ఆ పథకమును తిరస్కరించిన బ్రిటను అంతకుమించి చేయదలచలేదని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ గారు విస్పష్టమగు హెచ్చరికను చేసిరి. గాంధిజీకి ఆ పథకమును ముందుగా చూచి అది బ్రిటను ఆఖరి నిర్ణయమని తెలిపి గాంధిజీ ఆమోదమును పొందెను. అప్పటి ఇండియామంత్రి లార్డెన్సు ప్రభువు ముస్లిములను ఒక పెద్దసంఘముగా, ఒక ప్రత్యేక జాతిగా ఎంచమని చెప్పియుండెను. దేశవిభజన మతసంఘ సమస్యను పరిష్కరింపజాలదని, రక్షణదృష్ట్యా అది సాధ్యము కాదనీ, అధికారము రెండు రాజ్యములకు అప్పగించుటకు వీలులేదని అమాత్యప్రణాళికయందే ఉద్ఘాటింపబడినది. అంతేకాక రాజ్యాంగ పరిషత్తు స్వతంత్రతతోగాని, విచక్షణతోగాని కలుగచేసికొనమని ఇండియామంత్రి తెలిపియుండెను. వారాశించినదల్లా కేవలము అమాత్యపథకము ననుసరించి రాజ్యాంగ నిర్మాణము కావలెనని మాత్రమే.

కాని పోనుపోను వీటన్నిటికీ స్వస్తిచెప్పబడినది. డిశంబరు అరు ప్రకటనతో ప్రథమమున పరిషత్తుకు దెబ్బకొట్టిరి. ఫిబ్రవరి 20 ప్రకటన అమాత్యపథకమును దాదాపు సమూలముగ ఛేదించివేసినది. ఐక్యభారత మనునది వెనుకపడినది. 1948 జూను అంతమునకు అధికారమును వదలుకొనెదమను ప్రకటన ప్రయోజనమును, అంగీకారము కుదురనిపక్షమున అధికార వప్పగింత పంపకము విషయమున అవలంబించదలచిన పద్ధతి తుడిచివేసినది. చివరికి చర్చిలుగారుకూడ అది ముస్లిములీగు పట్టును ఎక్కువ చేయుటకే ఉపకరించునని చెప్పిరి. అమాత్యప్రణాళిక అంగీకారము తాత్కాలిక ప్రభుత్వమున ప్రాతినిధ్యము అవినాభావములను సంగతికూడ లీగుకు తెలుపజాలకపోయిరి. రాష్ట్రమునందు లీగును అరాజకమార్గమును అనుసరింపనిచ్చిరి.

ఈ విధముగ ప్రోత్సాహమిచ్చి ఇపుడు భారతపక్షములు 16 మే ప్రణాళిక ననుసరించి సహకరించునను సార్వభౌముని ప్రభుత్వ ఆశ ఫలించలేదని బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనలో తెలుపుటవల్లగాని, ఆ ప్రణాళికను ఆమోదించవలెననే తాను మొదటినుండి ప్రోత్సహించుచుంటినని రాజప్రతినిధి వహించుటబాటక ప్రభువు చెప్పుటలో గాని అర్థము లేదు. సిద్ధాంతరీత్యా ఆ ప్రణాళికను పొగడుచూ ఆచరణయందు మాత్రము దాని కన్నివిధములా అపచారముచేసిరి. ఇప్పటిపథకమును సమర్థించుకొనుటకుగాను, విభజన లేకపోయిన నిర్బంధమే మార్గమని రాజప్రతినిధి చెప్పెను. ఈ సత్యము గత సంవత్సరము బ్రిటిషుప్రభుత్వమునకు గోచరము కాలేదనుకాబోలు! సంఘవిభేదములను అధిగమించగలభావము, ప్రజలయందున్నదని రాజప్రతినిధికి అనుపించిన దానికి అనుగుణముగా వ్యవహరించవలెను గాని, దానికి విరుద్ధముగా విభజనకు దారితీయు మార్గమును అవలంబించుటలో అర్థములేదు. "విభజన సమస్యను భారతప్రజలే నిర్ణయించవలెను భావముతో" ఈ పథకము ఏర్పరుచబడినదని రాజప్రతినిధి తెలిపెను. అయితే ఆ నిర్ణయమును భారతప్రజలందరికీ వదలుటలేదుకదా? అదీ కాక తాము అధికారమునందుండి వ్యవహారము నడిపించుచున్న పుడు భారతీయులే తమలో తాము రాజ్యాంగ విధానమును పరిష్కరించుకొనవలెనని అనుటలో అర్థమేమున్నది! ప్రతిఘట్టమునందును లీగ్ తమను చేరునట్లుగా ప్రోత్సహించి నిర్ణయాధికారము తమవద్దనే యుంచుకొనిన భారతీయులు ఒకరినొకరు నమ్మునటకు నిరాకరించుటలో అదిగూడ

విభక్తభారతదేశానికే అధికారదత్తత

భారతరాజ్యాంగసమస్యాపరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వంకొత్తప్రతిపాదనలు

పంజాబ్, బెంగాల్ రాష్ట్రాలవిభజన: ముస్లింప్రాంతాలకుమరోపరిషత్తు

ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటనను అనుసరించి పరిపాలనాధికారమును భారతీయుల హస్తగతం చేయడానికి వైస్రాయి లార్డు మౌంటుబాటన్ తయారుచేసిన ప్రతిపాదనలను బ్రిటిషుప్రభుత్వం కాంగ్రెసు సిక్కు నాయకులు ఆమోదించారు. ఆ ప్రతిపాదనలు మంగళవారంరాత్రి ప్రకటింపబడినవి. ఆ ప్రతిపాదనల పూర్తిపాఠాన్ని దిగువ ప్రచురిస్తున్నాం.

భారతదేశంలో తమ ప్రత్యక్ష ఏలుబడి కింద ఉన్న ప్రాంతముల పరిపాలనాధికారాన్ని 1948 వ సంవత్సరం జూన్ నెల సరికి భారతీయుల హస్తగతం చేయాలనే తమ సంకల్పాన్ని సార్వభౌముని ప్రభుత్వం వారు 1947 వ సంవత్సరం ఫిబ్రవరి 20 వ తేదీన ప్రకటించి ఉన్నారు. ఆగ్రరాజకీయ పక్షాలు 1946 వ సంవత్సరం మే 16 వ తేదీ అమాత్యపథకాన్ని ఆచరణలోకి తీసుకొన్ని వచ్చేందుకు సహకరిస్తుననీ, భారతదేశానికి, సర్వజనాంగీకారాన్ని పొందగల రాజ్యాంగం తయారు కావగలదనీ సార్వభౌము ప్రభుత్వము ఆశించింది. ఆ ఆశ సఫలం కాలేదు.

మద్రాసు, బొంబాయి, సంయుక్త పరగణాలు, బీహార్, మధ్యపరగణాలు, బెరార్, అస్సాం, ఒరిస్సా, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రాల ప్రతినిధులలో అత్యధిక సంఖ్యాకులును, ఢిల్లీ, అజ్మీర్ మెర్వారా, కూర్గ్ ప్రాంత ప్రతినిధులును, నూతన రాజ్యాంగరచనా కార్యక్రమంలో ఇప్పటికే కొంత ముందుకు సాగారు. అయితే బెంగాల్, పంజాబ్, సింధురాష్ట్రి ప్రతినిధులలో ఎక్కువమంది, బ్రిటిషు బెలూచిస్తాన్ ప్రతినిధీ చేరిన ముస్లింలీగ్ పక్షం రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనకుండా ఉండిపోవడానికి తీర్మానించుకొన్నది.

అధికారదత్తత భారత ప్రజాస్వీకృత అభిమతము ప్రకారమే జరగాలని సార్వభౌము ప్రభుత్వ సంకల్పం. భారత రాజకీయ పక్షాలకు సమాధానం కుదిరిఉంటే ఈ పని చాలా సులువుగా ఉండేది. అలాంటి అంగీకారంలేనిపరిస్థితులలో భారతీయుల అభీష్టాన్ని తెలుసుకోవడానికి అనువైన పద్ధతిని నిర్ణయించవలసిన బాధ్యత సార్వభౌముని ప్రభుత్వంపైన పడింది. ఇందుకుగాను భారత రాజకీయ నాయకులతో సమగ్ర సంప్రతింపులు సాగించిన అనంతరం దిగువ ఉదాహరించిన కార్యవిధానాన్ని అనుసరించడానికి సార్వభౌముని ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. భారతదేశానికి అంత్యరాజ్యాంగ రచనా ప్రయత్నానికి పూనుకోవాలనే సంకల్పం తమకు లేదని సార్వభౌమప్రభుత్వంవారు విస్పష్టం చేయదలచారు. ఇది కేవలం భారతీయులకు సంబంధించిన విషయం. భారతదేశంలోని తెగలమధ్య ఐక్యభారత దేశం విషయమై రాయబారాలు సాగడానికి ఈ పథకంలో ఎలాంటి అవరోధాలూ లేవు.

నిర్ణయంకావలసిన అంశాలు

ప్రస్తుత రాజ్యాంగపరిషత్తు కార్యకలాపానికి విఘాతం కలిగించడం సార్వభౌముని ప్రభుత్వ ఉద్దేశం కాదు. దిగువ నమోదుచేసిన రాష్ట్రాలకు ఇప్పుడు ఒక ప్రత్యేక ఏర్పాటుజరిగింది. కనుక ఈ ప్రకటన వ్యవసానంగా ప్రస్తుతం రాజ్యాంగ పరిషత్తులో ఏయే రాష్ట్రాలకు చెందిన అధిక సంఖ్యాకులు పాల్గొంటున్నారో, ఆ రాష్ట్రాలకు చెందిన ముస్లిం లీగ్ ప్రతినిధులు ఇకపైన పరిషత్తు కార్యకలాపంలో తమ సముచితభూమికను నిర్వహిస్తారని సార్వభౌముని ప్రభుత్వం ఆశిస్తున్నది. ఈ సందర్భంలో ఒక్క విషయమాత్రం స్పష్టమే. ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు తయారుచేసే రాజ్యాంగాన్ని అంగీకరింపలేని ప్రాంతాలకు ఆ రాజ్యాంగం వర్తింపదు. ఆ ప్రాంతీయులు ఒకవిషయం తేల్చుకోవలసి ఉంది. తమరాజ్యాంగాన్ని ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు తయారుచేయాలా? లేక ఈ రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనకుండా ఉండిపోవడానికి తీర్మానించుకొన్న ప్రాంతముల ప్రతినిధులతో ఏర్పడే రాజ్యాంగపరిషత్తు తయారుచేయాలా? ఈ విషయంలో ప్రజాభిమతాన్ని తెలుసుకొనడానికి దిగువ ఉదహరించిన కార్యవిధానం ఆచరణ సాధ్యమైన, ఉత్తమపథకాన్ని సూచిస్తున్నదని సార్వభౌముని ప్రభుత్వం సంతృప్తి చెందింది. ఈ ప్రకారంగా జరిగిన తరువాత అధికార దత్తత ఏ ప్రభుత్వానికి, ఏ ప్రభుత్వాలకు జరగాలో నిర్ధారణ చేయడానికి వీలవుతుంది.

బెంగాల్, పంజాబ్

యూరపియను సభ్యుల మినహాయించి, బెంగాల్, పంజాబురాష్ట్రాలశాసనసభలను రెండుభాగాలుగా అంటే ముస్లింలు అధిక సంఖ్యాకులుగాఉన్న జిల్లాల ప్రతినిధులు రాష్ట్రంలో మిగిలిన ఇతర ప్రాంతాల ప్రతినిధులు-సమావేశంకావలసిందని కోరబడతవి. జిల్లాల జనాభాలను నిర్ణయించడానికి 1941 జనాభా లెక్కలేసాధికారమైనవిగా పరిగణింపబడతవి. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ముస్లింలు ఎక్కువగా ఉన్న జిల్లాలు ఈ ప్రకటన అనుబంధంలో పేర్కొనబడినవి.

ఈ రాష్ట్రాల అసెంబ్లీలోని రెండు భాగాలకూ చెందిన సభ్యులు విడివిడిగా సమావేశమై తమ రాష్ట్ర విభాగం జరగాలా అక్కర్లేదా అనే విషయంపై తమ సమ్మతిని తెలియజేస్తారు. సాధారణ మెజారిటీతో (అంటే ఒక ఓటు అధికంగా వచ్చినాచాలు) ఈ భాగాల్లో ఏ ఒక భాగం రాష్ట్రవిభజన జరగాలని తీర్మానించినా విభజన జరిగితీరుతుంది. తదనుగుణంగా ఏర్పాట్లు జరుగుతవి.

చివరికి ఈ రెండు భాగాలూ అవిభక్తంగానే ఉండాలని నిర్ణయానికి వచ్చే పక్షంలో, ఆ రాష్ట్రం మొత్తంగా ఏ రాజ్యాంగ పరిషత్తులో చేరుతుందో ఆయాభాగాల ప్రతినిధులకు రాష్ట్రవిభజన నిర్ణయం జరగడానికి పూర్వం తెలియాలి. కనుక ఏ రాష్ట్ర అసెంబ్లీకి చెందిన సభ్యుడు ఒక్కడైనా-ఇతను యూరపియన్ సభ్యుడు కాకుండా ఉండాలి - కోరేపక్షంలో ఆ రాష్ట్ర అసెంబ్లీ సమావేశమై, ఈ రెండు భాగాలూ ఏకంగానే ఉండడానికి తీర్మానించేపక్షంలో రాష్ట్రం ఏ రాజ్యాంగ పరిషత్తులో చేరుతుంది అనే విషయమై నిర్ణయంచేయాలి.

విభజనకే నిర్ణయం జరిగేపక్షంలో రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిఒక్క భాగము తాను ప్రాతినిధ్యంవహించే ప్రాంతాల తరఫున పైన తెలిపిన నాల్గో పేరాలోని ఏ పద్ధతిని అనుసరిస్తుందో కూడా నిర్ణయించుకోవాలి.

తక్షణావసరమైన విభజన నిర్ణయం చేయడానికి బెంగాల్, పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీలు రెండు భాగాలుగా, అంటే ముస్లింలు అత్యధిక సంఖ్యాకులుగా (అనుబంధంలో పేర్కొన్న ప్రకారం) ఉన్న జిల్లాలవారూ, ముస్లిమేతరులు అధిక సంఖ్యాకులుగా ఉన్న జిల్లాలవారూ సమావేశమౌతారు. ఇది కేవలం తాత్కాలికమైన ఆదిమయత్నమే. రాష్ట్రముల అంత్యవిభజనకు సరిహద్దుల సమగ్ర విచారణ జరగడం అవసరం అనేది సుస్పష్టమే. ఏ రాష్ట్రమైనా విభజనకై తీర్మానంచేస్తే, అట్టి నిర్ణయం జరిగినవెంటనే గవర్నర్ జనరల్ ఒక సరిహద్దుసంఘాన్ని ఏర్పాటుచేస్తాడు. ఆ సంఘం సభ్యత్వం, విచారింపవలసిన విషయాలు, అందుకు సంబంధించిన వారిని సంప్రతించి గవర్నర్ జనరల్ నిర్ణయిస్తాడు. ముస్లింలు, ముస్లిమేతరులు అధిక సంఖ్యాకులుగా ఉన్న చోటుప్రాంతాల నాధారముగా తీసుకొని పంజాబులోని రెండుభాగాల సరిహద్దులను నిరూపించవలసిందిగా ఈ సరిహద్దుసంఘాన్ని కోరబడుతుంది. ఇతర విషయాలనుకూడా ఆలోచించవలసిందిగా సరిహద్దుసంఘానికి ఆదేశించడ మవుతుంది. ఇలాంటి ఆదేశాలు, సూచనలే బెంగాల్ సరిహద్దు నిర్ణయసంఘానికికూడా ఇవ్వడమౌతుంది. సరిహద్దుసంఘం నివేదిక సమర్పించేవరకూ అనుబంధంలో పేర్కొనబడిన తాత్కాలిక సరిహద్దులనే వాడుకుంటూఉంటారు.

సింధు

నాల్గో పేరాలోని వివిధ పద్ధతుల విషయమై సింధుఎసెంబ్లీకూడా ప్రత్యేకంగా సమావేశమై తీర్మానిస్తుంది. ఎసెంబ్లీలోని యూరపియనుసభ్యులు ఇందులో జోక్యం కలిగించుకోరు.

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర స్థానం అసాధారణమైంది. ఈ రాష్ట్ర ప్రతినిధులు ముగ్గురిలోనూ ఇద్దరు ప్రస్తుతపు రాజ్యాంగపరిషత్తులో ఇదివరకే పాల్గొంటున్నారు. పంజాబ్ రాష్ట్రం మొత్తంగాని, రాష్ట్రంలో ఒకభాగంగాని ప్రస్తుత రాజ్యాంగపరిషత్తులో పాల్గొనకుండా ఉండడానికి నిర్ణయించుకునే పక్షంలో తన పూర్వనిర్ణయాన్ని పునరాలోచించుకోవడానికి పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రానికి అవకాశం ఇవ్వడం, ఆ రాష్ట్ర భౌగోళిక స్థానాన్ని బట్టి, ఇతర కారణాలను బట్టి, అవసరమవుతుంది. ఆ ప్రకారం, అలాంటిపరిస్థితి ఏర్పడేపక్షంలో, ప్రస్తుతం రాష్ట్ర ఏసెంబ్లీ సభ్యులను ఎన్నుకొన్న వోటరులు, నాల్గవపేరాలోని ఏమార్గాన్ని అనుసరింప ఇష్టపడతారో తెలుసుకోవడం జరుగుతుంది. ఈ ప్రజాభిమత విచారణ గవర్నరు జనరల్ అధ్వర్యాన రాష్ట్ర ప్రభుత్వ సలహాతో జరుగుతుంది.

బ్రిటిష్ బెలూచిస్తాన్

బ్రిటిషు బెలూచిస్తాన్ తన ప్రతినిధిని ఎన్నుకొన్నది; కాని ఆ ప్రతినిధి ప్రస్తుత రాజ్యాంగపరిషత్తులో పాల్గొనడం లేదు. ఈ రాష్ట్ర భౌగోళికస్థానాన్ని బట్టి వెనుకటి వైఖరిని తిరిగి విచారించుకొని నాల్గవ పేరాలోని ఏ పద్ధతినో ఒకపద్ధతిని కోరుకొనుటకు మళ్లా అవకాశం ఇవ్వబడుతుంది. ఇది ఏ విధంగా జరిగితే బాగుంటుంది అనేవిషయాన్ని గవర్నర్ జనరల్ విచారిస్తున్నాడు.

అస్సాం

అస్సాం ఎక్కువగా ముస్లిమేతర రాష్ట్రమే అయినప్పటికి బెంగాలుకు చేరువలో ఉన్న సిల్హెట్ జిల్లాలో ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. బెంగాల్ విభజన జరిగేపక్షంలో సిల్హెట్ జిల్లాను బెంగాల్ ముస్లింప్రాంతంలో చేర్చాలని కోరబడుతూ ఉంది. ఆ ప్రకారంగా బెంగాల్ విభజన జరిగేపక్షములో, సిల్హెట్ జిల్లా అస్సాం రాష్ట్ర భాగంగానే ఉండాలా లేక, ఆ రాష్ట్రంగాని, సమ్మతించే పక్షంలో ఈ జిల్లాను కొత్తగా ఏర్పడిన తూర్పు బెంగాల్‌లో చేర్చాలా అనేవిషయమై రాష్ట్రప్రభుత్వ సలహాతో గవర్నర్ జనరల్ యాజమాన్యాన ప్రజాభిమతం తెలుసుకోవడం జరుగుతుంది. ప్రజాభిమతం సిల్హెట్‌నుతూర్పు బెంగాల్ రాష్ట్రంలోనే చేర్చడానికి అనుకూలంగా ఉంటే సిల్హెట్ జిల్లాలో ముస్లింలు అత్యధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాల సరిహద్దులను, ఈ ప్రాంతాలకు చేరువగాఉన్న ఇతర జిల్లాలలోని ముస్లిం ప్రాంతాల సరిహద్దులను నిర్ణయించేందుకు బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దు సంఘాలమాదిరే ఒకసరి హద్దు సంఘాన్ని ఏర్పాటు చేయడమౌతుంది. ఆ ప్రకారం ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్నట్లు తేలిన ప్రాంతాలను తూర్పుబెంగాల్‌లో చేర్చివేస్తారు. అస్సాంలోని ఇతర ప్రాంతం మామూలుగా, యథాప్రకారం ఇప్పటిరాజ్యాంగ పరిషత్తు కార్యకలాపంలోనే పాల్గొంటూ ఉంటుంది.

రాజ్యాంగపరిషత్తుల్లో ప్రాతినిధ్యం

బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజనకే నిర్ణయం జరిగేపక్షంలో 1946 వ సంవత్సరం మే 16 వ తేదీ అమాత్య పథకంలోని సూత్రాన్ని అనుసరించి ప్రతి పదిలక్షలమందికీ ఒకప్రతినిధివంతున ప్రతినిధుల సెన్సస్ జరపడానికి తిరిగి ఎన్నికలు జరపడం అవసరం. సిల్హెట్ జిల్లా గనుక తూర్పు బెంగాల్‌లో చేరిపోవాలనే నిర్ణయం జరిగితే ఈ జిల్లాకు తిరిగి ఎన్నికలు జరగాలి. ఆయా ప్రాంతాలకు ప్రతినిధుల సంఖ్య ఈవిధంగా ఉంటుంది.

రాష్ట్రం	జనరల్	ముస్లిం	సిక్	మొత్తం
సిల్హెట్ జిల్లా	1	2	-	3
ప. బెంగాల్	15	4	-	19
తూ. బెంగాల్	12	29	-	41
ప. పంజాబ్	3	12	2	17
తూ. పంజాబ్	6	4	2	12

వివిధ ప్రాంతాల ప్రతినిధులు నారికివ్వబడిన ఆదేశాల ననుసరించి ఇప్పుడున్న రాజ్యాంగపరిషత్తులో చేరడంగాని, లేక కొత్త రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసుకోవడంగాని చేస్తారు.

పరిపాలనా వ్యవహారాలు

విభజన నిర్ణయ పర్యవసానంగా ఏర్పడే పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి సాధ్యమైనంత త్వరలో రాయబారాలు ప్రారంభం కావలసివుంటవి:—

(ఎ) ప్రస్తుతం కేంద్రప్రభుత్వ నిర్వహణలోఉన్న వ్యవహారాలన్నింటివిషయంలోను (రక్షణ, ఆర్థిక రవాణా వ్యవహారాలు సహితంగా) వారసత్వ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్యా,

(బి) అధికారదత్తత పర్యవసానంగా ఏర్పడే వ్యవహారాల విషయమై వివిధ వారసత్వ ప్రభుత్వాలకూ సార్వభౌమ ప్రభుత్వానికీ జరుగవలసిన ఒడంబడికకు సంబంధించీ,

(సి) విభక్తమయ్యే రాష్ట్రాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సమస్త వ్యవహారాలూ, మచ్చుకు ఆస్తులనూ అప్పులనూ పంచుకోవడం, పోలీసు తదితర ప్రభుత్వశాఖలూ, హైకోర్టులు, రాష్ట్రసంస్థలు మొదలైనవి.

పశ్చిమోత్తర సరిహద్దు జాతులు

భారతదేశ పశ్చిమోత్తర సరిహద్దుజాతులతో తగిన వారసత్వ ప్రభుత్వం ఒడంబడికలను చేసుకోవాలి.

సంస్థానాలు

పైన ప్రకటింపబడిన నిర్ణయాలు బ్రిటిష్ భారతదేశానికి మాత్రమే వర్తిస్తవనీ భారత సంస్థానాల విషయమై 1946, మే 12 వ తేదీన అమాత్య రాయబారంవారు నెల్లడించిన మెమొరాండంలో స్పష్టం చేసిన విధానం మార్పు చెందక అలాగే ఉన్నదనీ సార్వభౌముని ప్రభుత్వం స్పష్టం చేయ కోరుతున్నది.

కొన్ని నెలల్లోనే రెండు అధినివేశ రాజ్యాలకూ అధికారదత్తత

బ్రిటిషు పథకానికి ఉపోద్ఘాతంగా మౌంట్ బాటన్ రేడియో ప్రసంగం

వారసత్వ ప్రభుత్వాలు అధికార స్వీకరణానికి సన్నద్ధం కావలంటులకు పై చెప్పిన వ్యవహారాలాంద అంతా సాధ్యమైనంత త్వరగా పూర్తికావడం చాలా ముఖ్యమైన విషయం. కాలహరణాన్ని నివారించడానికి వివిధ రాష్ట్రాలు, రాష్ట్రభాగాలు ఆచరణ సాధ్యమైనంతవరకు ఈ పథక నడతులకులోబడి స్వతంత్రంగా వ్యవహారం జరుపుకు పోవడమూ, ఇప్పుడున్న రాజ్యాంగ పరిషత్తు, ఒకవేళ ఏర్పడితే కొత్త రాజ్యాంగ పరిషత్తు వాటి వాటి ప్రాంతాలకు రాజ్యాంగ విధానమును తయారు చేసుకొని పోతూఉంటవి. వాటి నిబంధనలను తయారు చేసుకోవడానికి వాటికిసంపూర్ణస్వాతంత్ర్యంఉంది.

తక్షణ అధికారదత్తత

భారతదేశమున సాధ్యమైనంత త్రుంగా అధికార దత్తత జరగాలనే తమ వాంఛను ఆగ్రపక్షులు పదే పదే ఉద్ఘాటించుచు వచ్చినవి. సార్వభౌముని ప్రభుత్వానికి వీరి కోరిక అంటే సంపూర్ణమైన సానుభూతిఉంది. 1948 జూన్‌కు ముందుగానే స్వతంత్ర భారత ప్రభుత్వాన్నిగాని, ప్రభుత్వాలనుగాని స్థాపించి అనుకున్నదానికంటే ముందుగనే అధికారాన్ని అప్పగింతపెట్టడానికి సార్వభౌమ ప్రభుత్వం సిద్ధంగానేఉంది. అప్రకారంగా ఈ ప్రకటనను అనుసరించి జరిగే నిర్ణయాలకు అనుగుణంగా అధినివేశ ప్రతిపత్తి ప్రకారం ఒక ప్రభుత్వానికిగాని, రెండు ప్రభుత్వాలకు అధికారం అప్పగింతపెట్టడానికి అవసరమైన శాసనచర్యలను పార్లమెంటు ఈ సమావేశంలోనే తీసుకొనుటకు సార్వభౌముని ప్రభుత్వం సంకల్పించింది. బ్రిటిషుకామన్వెల్తులో తనప్రాంతంఉండడమూ, ఉండకపోవడమా అనిభారతి రాజ్యాంగపరిషత్తులుఉత్తరోత్తరా నిర్ణయంచేయడానికి ఇది ఏ విధంగానూ అడ్డురాదు. రాజ్యాంగపరిషత్తులకు గల ఆ హక్కును ఈ ఏర్పాటు ఏవిధంగానూ భంగపరచదు.

కార్యవిధానమును నిర్ణయించే విషయమైగాని, ఈపై ఏర్పాట్లను అమలు పరిచే విషయంలోగాని అవసరమైన ప్రుడ్ల గవర్నర్ జనరల్ అట్టి ప్రకటనలు చేస్తూ ఉంటాడు.

అనుబంధం

1941 జనాభా లెక్కలను అనుసరించి పంజాబు, బెంగాల్ రాష్ట్రాల్లోనిముస్లింలు అధిక సంఖ్యాకులుగాఉన్న జిల్లాలు:

1. పంజాబ్

లాహోరు డివిజన్: గుజ్రాన్‌వాలా, గుర్దాస్‌పూర్, లాహోర్, షేఖూపూరా, సియాల్‌కోట్, రావల్పిండి డివిజన్: అట్టాక్, గుజ్రాట్, ఝీలం, మియన్వాలీ- రావల్పిండి, షాహపూర్.

ముల్తాను డివిజన్: డేరాఘాజీఖాన్, జాంగ్, లయాల్పూర్, మాంట్గోమరీ, ముల్తాన్, ముజఫర్‌ఘర్.

2. బెంగాలు

చిటగాంగు డివిజన్: చిటగాంగు, నవఖాలీ, త్రిపురా, ఢాకాడివిజన్: బాకర్‌గంజ్, ఢాకా, ఫరీద్‌పూర్, మైమన్‌సింగ్ ప్రెసిడెన్సీడివిజన్: జెస్సూర్, మూర్షిదాబాద్, నాడియా రాజ్షాహీ డివిజన్: బోగ్రా, దినాజీపూర్, మాల్దా, పాబ్నా, రాజ్షాహీ, రంగ్‌పూర్.

న్యూఢిల్లీ, జూన్ 3: "అధికారదత్తత ప్రశాంతంగానూ, ఒక క్రమపద్ధతిలోనూ జరగాలంటే, మనలో ప్రతిఒక్కరూ తన శాయశక్తులా అందుకు కృషిచేయాలి. ఇది సజావుగనుకూ, దెప్పిపోయడానికి సమయంకాదు. గత కొద్దిమాసాలుగా సాగుతున్న అరాచకానికీ, కల్లోలానికి అంతకంటే సమయం కాదు." అని భారత రాజప్రతినిధి లార్డు లూయీ మౌంట్‌బాటన్ ఈరాత్రి 7 గంటలకు, బ్రిటిషుప్రభుత్వ ప్రతినాదనల ప్రకటనకు పదినిమిషాలు ముందుగా ఎ. ఐ. ఆర్ కేంద్రంనుండి చేసిన బ్రాడుకాస్ట్ ప్రసంగంలో ప్రకటించారు.

రాజప్రతినిధి సందేశము

నేటిరాత్రి సార్వభౌముని ప్రభుత్వము, అధికారము భారతీయులకు హస్తగతం చేయవలసిన విధానంలో తన అంతిమనిర్ణయాన్ని ప్రకటనపూర్వకంగా తెలుపనున్నారు. కాని, ఈపని జరిగేలోపలే, భారతదేశ వాసులకు, నా స్వకీయసందేశాన్నీ, నేను భారత రాజకీయనాయకులతో చేసిన సంప్రదింపులనూ, తత్ఫలితంగా, నేను మొన్నలండను వెళ్లినప్పుడు సార్వభౌముని ప్రభుత్వానికిచ్చిన సలహాలనూ, సంక్షిప్తంగా, తెలుపుతాను.

మార్చి మాసాంతంలో నేను భారతదేశానికి వచ్చినప్పటినుంచీ, ఎంతవరకూ సాధ్యమౌతుందో, అంతపూర్తిగానూ, అన్నిపక్షాల, అన్నివర్గాల నాయకులనూ, ప్రతినిధులనూకూడా కలుసుకొని సంప్రదింపులతో దాదాపు గడపని రోజు లేదు. వారంతా నాకు తెలిపిన అశేషవిషయాలకూ, నాకు ఇచ్చిన సహాయభూతమైన సలహాలకూ నేను కృతజ్ఞుడను.

అఖండ భారతదేశమే నా మహదాశయము

గతవారాలలో నేను వినినటువంటి, కనినటువంటి విషయాల, వీటివల్లగూడా, వివిధమతాలూ ఉచితమైన సహృదయత్వ మనస్కతలు చూపించగలిగేట్టయితే అఖండ భారతదేశంగా ఉండటమే ఉత్తమ సమస్యాపరిష్కారమన్న నా ధృఢవిశ్వాసము ఏమాత్రమూ సడలలేదు. నూరు సంవత్సరాలుగా 40 కోట్లమంది మీరంతాకూడా కలిసిమెలిసి జీవించారు. మీ దేశం ఏకఖండంగానే పాలించబడింది. ఏతత్ఫలితంగా అందరికీ, రాకపోకలూ, రక్షణా, తపాలాలూ, నాణ్యాలూ (Currency) అన్నీ సమగ్రంగా ఒక్కపద్ధతిని జరిగాయి. టారిఫ్‌ల, సుంకాలతో అడ్డంకులు లేకపోయినవి. ఆర్థిక రాజకీయ పుష్టివానికి ప్రాతిపదిక ఏర్పడింది. కేవలం మతవిభేదాలు, వీటినన్నిటిని నాశనం చేయకుండా ఉండాలని నేను పెద్దగా ఆశించాను.

అందుచేతనే రాజకీయ నాయకులతో నేనుచేసిన చర్చలన్నిటిలోనూ, 1946 మే 16 నాటి మంత్రిత్రయ ప్రణాళికను ఆక్షేపరహితంగా ఒప్పుకోవలసిందని నొక్కి చెప్పుతూవచ్చాను. భారతదేశంలోని సర్వమతస్థుల అభిమతాలనూ తృప్తికరంగా సంపూర్ణీకరించగల విధానమదొక్కటేనని, మహాత్మాగాంధి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.

మంత్రివర్గ ప్రణాళిక ప్రకారంగాని, మరేప్రణాళిక ప్రకారంగాని, అఖండ భారతిరాజ్యాంగ విస్తృత, అసంఘటనమైన సంగతుకు నేను చాలా విచారిస్తున్నాను. కాని ఒక మతసంఖ్యాకులు, అధికంగా ఉన్నటువంటి ఏ ఒక్క విశాల భూభాగాన్నిగాని, ఇతర మతసంఖ్యా ప్రాబల్యమున్న ప్రపరప్రభుత్వపు ఏలుబడిలో తమ ఇచ్ఛావిరుద్ధంగా ఉండమని బలవంత పరచటమునేది లేదు. ఈ విషయంలో గాంధిజీ కూడా ఈ అభిప్రాయంతోనే ఉన్నాడని నాకు తెలుసును. అల్లాంటి నిర్బంధనకు ప్రత్యామ్నాయంగా మిగిలినది దేశవిభజన కమ్మొక్కటే.

విభజన సమస్యను భారతనివాసులే పరిష్కరించాలి

కాని ముస్లింలీగు భారతదేశాన్ని విభజించమని కోరినమీదట, ఆ హేతువులనే పురస్కరించుకొని, విభజనజరిగే పక్షంలో కొన్ని రాష్ట్రాలనుకూడా విభజించాలని కాంగ్రెసు కోరింది.

అప్రతిహతమని నాకు వాదనకు అనిపించింది. యథార్థానికి వీరిలో ఏ పక్షం వారూకూడా, తమ మతస్థులు అధిక సంఖ్యాకులుగా ఉన్న విస్తృతభాగాలు పరమత ప్రభుత్వంక్రింద ఉండటానికి ఏ మాత్రమూ ఇష్టం చూపించలేదు. నేను మాత్రం, దేశము విభజించటానికి, రాష్ట్రాలు విభజించటానికికూడా, ఒకే ప్రాతిపదిక సూత్రాధారంగా, విముఖుడనుగానే ఉన్నాను.

మతవిభేదాల కతీతమయిన, భారతీయులమనే అభిమానం ఏవిధంగా ఉంటుందో, పంజాబీలను, బెంగాలీలమూ, అనే స్వరాష్ట్రాభిమానమూ స్వరాష్ట్ర భక్తికూడా అల్లాగే ఉంటాయని నేను అనుకుంటున్నాను. అందుచేతనే, విభజన సమస్యను భారతీయులే పరిష్కరించుకోవటము ముఖ్యమని నేను భావించాను.

సరిహద్దులు

మీరు వినబోయే ప్రణాళికలో, బ్రిటిష్ వారు అధికారాన్ని రాబోయే ఒక ప్రభుత్వానికో, రెండు ప్రభుత్వాలకో దేని కప్పజెప్పాలో ప్రజలే స్వయంగా నిర్ణయించుకొనే అవకాశంకలిగే విధానం వివరించబడిఉంది. కాని నేను ఒకటి రెండు విషయాలను కొద్దిగా విశదీకరించ తలిచాను.

పంజాబు, బెంగాల్, అస్సాంలో ఒక భాగము, ప్రజల ఇష్టాయిష్టాలను నిర్ణయించేందుకు, ముందు, ముస్లిమురాష్ట్రాలకు ముస్లిమేతర రాష్ట్రాలకు సరిహద్దులు అవసరంగా నిర్ణయించబడుతుండాల్సి ఉంది. కాని ప్రస్తుతం తాత్కాలికంగా నిర్ణయించుకొన్న సరిహద్దులకూ, సరిహద్దు విచారణ సంఘంవారు నిర్ణయించే సరిహద్దులకూ ఏమాత్రమూ పొలికే లేకుండా ఉండవచ్చుననే విషయం మీకు స్పష్టంగా తెలియజెప్పుతున్నాను.

సిఖ్కుల చీలిక తప్పదు

సిఖ్కుల పరిస్థితినిగూర్చి మేము చాలా జాగ్రత్తగా ఆలోచించాము. ఈ వీరజాతి పంజాబు జనాభాలో ఎనిమిదో వంతు ఉన్నారు. కాని వారంతా పంజాబు దేశంలో ఇల్లాగదనుగా ఉండటంవల్ల రాష్ట్రాన్ని విధిగా విభజించినాకూడా, వాళ్లు నిడిభాగాలలో చీలిపోకతప్పదు. సిఖ్కుల మేలు కోరుకున్నవారమంతా, వాళ్లు వాంఛిస్తున్న ఈ పంజాబు విభజన మూలంగా వాళ్ళే స్వయంగా కొద్దో గొప్పో చీలక తప్పక వచ్చిందనే చాలా విచారిస్తున్నాము. సరిగ్గా ఎంతమాత్రం చీలవలసివస్తుందనేది సరిహద్దు సంఘంవల్ల నిర్ణయింపబడుతుంది. సరిహద్దు సంఘంలో సిఖ్కులకు ప్రాతినిధ్యం ఉంటుందని వేరే చెప్పనక్కర్లేదు.

కొద్దినెలల్లో అధికారదత్తత

ఈ ప్రణాళికలో పరిపూర్ణమైనది కాకపోవచ్చును. కాని అన్ని ప్రణాళికల

[4 పేజీ చూడుడు]



పంజాబ్ రాష్ట్రంలో ముస్లిం మెజారిటీభాగాలు



బెంగాల్, అస్సాంరాష్ట్రాల్లో ముస్లిం మెజారిటీభాగాలు

వైస్రాయి బ్రాడ్‌కాస్ట్

(శ్రీ వేజి తరువాయి)

మాదిరిగానే ఇది జయప్రదమవటముకూడా, ప్రణాళికను ఆచరణయోగ్యమొనర్చే సామర్థ్యమైన ఆధారపడిఉంటుంది. అధికారం ఏవిధంగా దత్తమొనర్చాలో ఒకసారి నిర్ణయమైపోయాక, ఆ కార్యం ఎంతశీఘ్రంలో నీలయితే అంత శీఘ్రంలో జరగాలనే నేనెప్పుడూ భావిస్తూవచ్చాను. కాని, యావద్భారతదేశానికి రాజ్యాంగం నిర్మాణం అయేదాకా ఆలస్యం చేసట్టయితే ముఖ్యంగా దేశవిభజనకే నిర్ణయించుకొనేపక్షంలో, మేము చాలా కాలం జాప్యం చేయవలసివస్తుందేమోనని-అల్లాకాకుండా, రాజ్యాంగనిర్మాణసభలు, తమ పని ముగించుకోకముందే అధికారం దత్తత చేసేట్టయితే రాజ్యాంగంలేని దేశానికి అధికారం దత్తముచేసినవారి మువుతామేమోనని-విషమస్థితిలో పడిపోయాము ఈ విషమపరిస్థితి దాటటానికి నేను సార్వభౌముని ప్రభుత్వం, ప్రస్తుతం, అధికారాన్ని, బ్రిటిషు యిండియాలో ఇప్పుడేర్పడబోయే ఒకటిగాని, రెండుగాని అధినివేశప్రతిపత్తి గల్గిఉండే ప్రభుత్వాలకు, అవసరమయిన తదంగాలు పూర్తిఅవగానే, దత్తమొనర్చవలెనని నేను సూచించాను. ఇది రాబోయే కొద్దినెలల్లోనే జరుగగలదని నేను ఆశిస్తున్నాను. సార్వభౌముని ప్రభుత్వం, ఈ, నా సూచనను ఆమోదించి, పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి అప్పుడే ప్రయత్నిస్తుందని చెప్పటానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ నిర్ణయాల ఫలితంగా, ఇండియా కార్యాలయానికుంటూవచ్చిన ప్రత్యేక కార్యాచరణ పేదీ ఇకముందు ఉండబోదు. సార్వభౌముని ప్రభుత్వానికీ భారతదేశానికీ గల సంబంధ బాంధవ్య కార్యాచరణల కనుకూలంగా, దానిస్థానంలో మరేదో ఇంకొక కార్యాలయం స్థాపించబడుతుంది.

ఈ శాసనసూలకంగా, మొత్తంగా భారతదేశ అధికారాలమీదగాని, విభజన జరిగితే, ఆ రెండుదేశాల అధికారాల మీదగాని, తమలో తమ బాంధవ్యాలు నిర్ణయించుకొనే విషయంలోనేమి, బ్రిటిష్ కామన్వెల్తులో దేశాలతో, తమ బాంధవ్యాలు నిర్ణయించుకొనే విషయంలోనేమి, ఏ విధమైన నిషేధాలూ, నిర్బంధాలూ, శాసితంగా ఉండవని, నేను నొక్కి చెపుతున్నాను.

కాబట్టి, మనం అనుకొన్నసమయం కన్నా చాలా నెలలు ముందుగానే, అధికారాన్ని భారతీయులపర మొనర్చి బ్రిటిష్ ఇండియాలోని ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలనే, సార్వభౌమ ప్రభుత్వ సత్యత్వవిధానానికి, అనుకూలమైనమార్గం ఏర్పడింది.

సార్వభౌముని ప్రభుత్వపు, ఈ నూతన నిర్ణయాలన్నీ, బ్రిటిష్ ఇండియాకే సంబంధించిఉండేవల్ల, నేను భారతసంస్థానాల ప్రస్తావనతీలేదు.

శాంతియుతంగా సక్రమ మార్గాలలో అధికారం అప్పగించటం జరగాలంటే, మనలో ప్రతివారూ, మన సర్వశక్తులు ఈ కార్యాచరణకు వినియోగించాలి. సత్వరం తినువులాడ తోటానికిగాని, అంతర్యుద్ధాలు గత మాసాలలో ప్రజ్వరిల్లుతూ వస్తున్న అరాచకాలూ, అక్రమాలూ, ఏ రూపంలోనైనా సాగుతూ రావటానికిగాని, ఇది సమయంకాదు! ఎంతటి ఉత్కృష్టపుష్టిహీన పరిస్థితులలో మనం అందరం పనిచేస్తున్నామో మరిచిపోరాదు. ఏ విధమైన హింసారూపాన్నీ సహించరాదనిగేందుకు మన కాస్కారంలేదు. ఆ విషయంలో మనమందరమూ ఏకమనస్కులమై ఉన్నాము.

భారతప్రజ నిర్ణయం ఏ పంథాలో నున్నాకూడా, బ్రిటిష్ ఉద్యోగస్థులూ, కాత్కాలికంగా ఇక్కడే ఉండే బ్రిటిష్ ఉద్యోగులూ, ప్రతిఒక్కరూ, కూడా, ఈ నిర్ణయం అమలులోకి తెచ్చేందుకే పూర్తిసహాయం చేయగలరని నేను నిశ్చయంగా భావిస్తున్నాను. సార్వభౌముల సార్వభౌముని ప్రభుత్వమూకూడా, భారతదేశ నివాసులైన మీ అందరికీ, మీ భవిష్యత్తుదయం లోరుతున్నామనే, మీ యందు తమకు శాశ్వతమైనబాంధవ్యముంటూందనే, సంపూర్ణంగా మీకు తెలుపవలసిందని నన్నాదేశించారు.

భారతదేశ భవిష్యత్తులో నాకు విశ్వాసముంది. ఈ ఉత్కృష్టసమయంలో మీతోకలసి ఉన్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మీ నిర్ణయాలు విజ్ఞానయుతమైనవై, పరిపాలనాధికారాలు గాంధీజీ వంటి సమిష్టిసంకేత సంభాషణలో, శాంతింగా, స్నేహపూర్వకంగా, సాగిపోవునుగాక అని కోరుతున్నాను.

వైస్రాయి ప్రసంగానికి అట్లీ పరిచయవాక్యాలు

లండన్, జూలై 3: "అనేక శతాబ్దాల తరబడి అంతరంగికంగా బహుమత్యం అనేది పెరుగుతూ భారతదేశానికి బ్రిటిషు పరిపాలన పట్ల ఏకైక్యత చేకూర్చబడింది. సువిశాల మైన ఈ ఉపఖండంలో నిర్గ్రహకాలం నివసించి పరిరక్షించిన యీ ఐక్యత విచ్ఛిన్నమవకుండా కాపాడడమే బ్రిటిషు ప్రభుత్వ విధానంయొక్క పరమార్థం. భారతదేశ సంపూర్ణ స్వపరిపాలనా ప్రతిపత్తిని—ఇన్నిసంవత్సరాలనుంచి బ్రిటిష్ ప్రభుత్వలక్ష్యం యిదే— పొందినప్పుడు గూడ యీ ఐక్యత చెక్కుచెదరకుండా ఉండగలదనే మన ఆశయం" అని బ్రిటిషు ప్రధాని అట్లీ, నేటిరాత్రి చేసిన బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో అన్నాడు. వైస్రాయి లార్డు మౌంటుబాటెన్ యీ సాయంత్రము 7 గంటలకు చేసిన బ్రాడ్‌కాస్టుకు ఉపోద్ఘాతంగా అట్లీ యీ బ్రాడ్‌కాస్టు ప్రసంగాన్ని చేశాడు.

"భారత సమస్యా పరిష్కారానికి ఉత్కృష్టమైన సాధనం మే 16 వ తేదీ అమాత్యప్రకటనేనని మనం యింకా విశ్వసిస్తున్నాం. భారత ఐక్యతా పరిరక్షణకే యీ పథకం ఉద్దేశింపబడింది. అఖండ భారతావనికై నిర్మింపబడిన యీ పథకాన్ని భారత ప్రజానాయకులు అంగీకరింపలేక పోవడంచేత, యిందుకు ప్రత్యామ్నాయం భారత విభజన తప్పని సరియైంది. అత్యంత కష్ట భూయిష్టమైన యీ విభజన కార్యక్రమాన్ని న్యాయంగా నిర్వహించుకొనే విషయంలో మనమటుకు మనం భారతీయులకు తగిన సలహాలనిస్తూ సర్వవిధాలా సహాయం చేస్తాం. ఇప్పుడు మనం ప్రతిపాదించిన పథకం ద్వివిధ ప్రయోజనాలనే లక్ష్యించి నిర్మింపబడింది. భారత విభజన ఫలితంగా (విభజన తప్పదని భారతీయులు నిర్ణయించుకొన్న పక్షంలో) యే విధమైన కష్ట నష్టాలను సంభవించకుండా చేసేందుకుగాను వివిధ భారత రాజకీయ పక్షాలమధ్య వీలైనంత ఎక్కువగా సామరస్యాన్ని సహకారాన్ని నెలకొల్పడం. రెండవది సవ్యంగానూ, చట్టబద్ధమైన క్రమంలోనూ తమ పరిపాలనా బాధ్యతలను సాధ్యమైనంత త్వరలో బ్రిటిషు ప్రభుత్వం భారతీయులకు అప్పగించడం. సరుతరమైన పరిపాలనా బాధ్యతలను స్వీకరించే నిమిత్తం నూతన భారత ప్రభుత్వాలు ఎంత త్వరగా యేర్పడితే అంతమంచి దన్న విషయం భారతీయులు బ్రిటిషు ప్రజలు స్పష్టంగా గ్రహించియే ఉంటారని నా నమ్మకం. ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించుటకుగాను, అధినివేశ ప్రతిపత్తితో బ్రిటిషు ఇండియాలో యేర్పడే ఒకటి లేదా రెండు ప్రభుత్వాలకు యీ సంవత్సరమే అధికారాన్ని అప్పగించడానికి యీ పథకంలో అవకాశం కల్పించబడింది.

బలదేవ్‌సింగ్ బ్రాడ్‌కాస్టు

(శ్రీ వేజి తరువాయి)

చేతను, వైద్యసాహాయములు కలవారగుట చేతను యివి మిక్కుములను అనవసరముగా కలవరపెట్టకనుట నిస్సంశయము మీ క్షేమలాభముల కెన్నటికి హానికలుగనిస్వమని మాకుగల అధికారముతతితోను ప్రకటించుచున్నాను. వైద్యసాహాయములల్లను, ఉన్నత సంప్రదాయములల్లను మీరు జగద్విఖ్యాత కీర్తినార్జించి యున్నారు. మీ ఋణమును భారతదేశ మెన్నటికి మరువదు. మరువజాలదు. మీలో కొంతమంది మీకగల యిష్టంగానుండని పనులను, ఆంతరంగిక భద్రతకు సంబంధించిన కార్యకలాపములను నిర్వర్తింపవలసియుండు రు. మనమాతృదేశము తాత్కాలిక సమయములో నున్నది. మనదేశమున కిది కష్టకాలము. మీరీ కష్టకాలమును దాటుటకు మీ దేశభక్తి, మీ విశ్వాసము తోడ్పడగలవు. భారతదేశ గౌరవమే మీ గౌరవమని యెన్నడును మరువకుడు. భారతదేశ కష్టకాలములో మీరు నిర్మలమైనమనస్సుతో, మీ యావచ్ఛక్తులతో భారతదేశమునకు సేవచేయుడు. ఇదివరకు సైనికులకు అండగా నున్నట్లే యికమీద గూడ నేను మీ యండ నుండెదనని విశ్వసింపుడు. కొద్దిరోజులలో భారత సర్వ సేనాధిపతి మీకొక ప్రత్యేక సందేశమును బ్రాడ్‌కాస్టు చేయును. మీ మనస్సులను కలవరపెట్టుచున్న ముఖ్య సమస్యలను గూర్చి ఆయన వివరించును. ఈ లోపుగా, యెట్టి రాజకీయ కారణములు భారతదేశ భవ్యత్తుకు రూపొందించుటకై అందరు మీ శ్రేయస్సును రక్షించెదరనుట పట్టి సందేహము లేదు. అ. ప్రే.

నెహ్రూ ఉపన్యాసము

(శ్రీ వేజి తరువాయి)

దేశంలో కొన్ని ప్రాంతాలకు స్వయం నిర్ణయహక్కును ఇవ్వటానికి ఈ ప్రకటన ఒకమార్గమును తెరిచినది. ఒకవంక ఈ ప్రాంతాలు భారతదేశమునుండి విడిపోయే అవకాశమును. మరొకవంక సంపూర్ణస్వాతంత్ర్యములో భారతదేశాన్ని ముందుకు తీసికొనిపోయే అశను కల్పించుచున్నది. ఈ మహాపరివర్తనమును ఆచరణయందు పెట్టేముందు ప్రజల సంపూర్ణాంగీకారము కావలెను. భారతభవిష్యత్తును భారతీయులు తప్ప ఎంతటి మిత్రులైనా అన్యులు నిర్ణయింపజాలరని జ్ఞప్తియం దుంచుకొనగలెను. ఈ ప్రతిపాదనలు ప్రజాప్రతినిధుల సమావేశముల సమాలోచనకు సమర్పించబడును.

ఈలోపుగా కొలప్రజానీకము ఆగరుతో మామూలుధోరణిలో పనులు జరగటానికి వీలుకాదు. ప్రజల అంతిమనిర్ణయానికి మనము కట్టుబడియుండవలసినదే గాని మనంతట మనముకూడి కొన్ని నిర్ణయాలనుచేసి ప్రజల అభిమతానికి సమర్పించవలయును. అందుకని ఈ ప్రతిపాదనలను ఆమోదించి మన ప్రజాసంస్థలన్నీ అదేవిధంగా ఆమోదించవలెనని గోరుచున్నాను.

నేనీమాట సంతోషపూర్వకంగా చెబుతున్నదికాదు. ఐతే పరిష్కారానికి ఇదే సవ్యమైనమార్గమనే నిశ్చయంపట్ల నాకు సందేహమేమీలేదు. సర్వస్వతంత్రమైన ఐక్య భారతదేశ స్థాపనకై తరతరాలనుగా కలలుకంటూ, పోరాడుతూవచ్చాము. ఇప్పుడైతే కొన్ని భాగాలను భారతదేశంనుంచి విడిపోనివ్వవలెననే ప్రతిపాదనను తలంచుకుంటేనే మనకందరికీ బాధాకరమైతోచేమాట నిజం.

విశాలదృక్పథంనుంచి చూసినప్పటికీ ప్రస్తుతం మేము చేసిన నిర్ణయం సవ్యమైనదేనని నా నమ్మకం. మనం ఇన్నాళ్లుగా కృషిచేస్తూవచ్చిన ఐక్యభారతదేశం నిర్బంధంవల్ల, బలవంతంవల్ల ఏర్పడే ఐక్యభారతదేశంకాదు. స్వతంత్రప్రజలు యథేచ్ఛగా, బుద్ధిపూర్వకంగా ఏర్పాటు చేసుకునే సమాఖ్యే.

కామన్వెల్తులో అట్లీ ప్రకటన

(శ్రీ వేజి తరువాయి)

చవం బ్రిటిషు ప్రభుత్వ సంకల్పంగాదు. ఈరాజ్యాంగపరిమత్తు నిర్మించే రాజ్యాంగ వ్యవస్థను భారతదేశంలో యే ప్రాంతాలైనా స్వీకరించడానికి సమ్మతించకపోతే, ఆప్రాంతాలకు యీవ్యవస్థ వర్తించదన్న సంగతి సుస్పష్టమే. తమ రాజ్యాంగవ్యవస్థను (ఎ) ప్రస్తుతరాజ్యాంగపరిమత్తే నిర్మించాలా? (బి) లేక; ప్రస్తుతరాజ్యాంగపరిమత్తులో పాల్గొనకుండా వైదొలగిఉన్న ప్రాంతాలకు ప్రత్యేకంగా యేర్పడే రాజ్యాంగపరిమత్తు నిర్మించాలా? అనే సమస్యను తేల్చేవిషయంలో ఆయాప్రజల అభిప్రాయాలను తెలుసుకోడానికి యీ దిగువ సూచితమైన విధానం ఆచరణసాధ్యమైన ఉత్తమపథకమని బ్రిటిషుప్రభుత్వం విశ్వసించింది. ఇలా ప్రజాభిప్రాయసేకరణ పూర్తియైనపిమ్మట యేప్రభుత్వానికి లేదా ప్రభుత్వాలకు అధికారాన్ని దత్తం చేయాలో నిర్ణయించడం సుసాధ్యం కాగలదు.

బెంగాల్, పంజాబ్ రాష్ట్రశాసనసభకు చెందిన సభ్యులు రెండుభాగాలుగా—ఒకటి ముస్లిం జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే రెండవది ముస్లిం యేతర ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించేది—సమావేశపర్చబడతారు. ఈసమావేశాలలో యథాలోపియర్ సభ్యులు పాల్గొనరు. తమరాష్ట్రం విభాగితం కావాలా? లేక అవిభక్తంగా ఉండాలా అనే విషయాన్ని నిర్ణయించుకోడానికిగాను, యీ రెండు శాసనసభలలోని ప్రతి ఒక భాగానికి చెందిన సభ్యులకు వీటింగు అధికారముంటుంది. సాధారణ మెజారిటితో, యీ రెండుభాగాలలోని యేఒక భాగంలోని సభ్యులైనా తమ రాష్ట్రం విభాగితం కావాలని నిర్ణయించుకొంటే, విభజనకు సంబంధించిన యేర్పాట్లన్నీ తత్ఫలితంగా వెంటనే సిద్ధం చేయబడతాయి. విభజన జరగాలనే నిర్ణయంఅయిన పిమ్మటనే గవర్నరు జనరల్ యీ రెండింటిలో ప్రతి ఒకరాష్ట్రానికి ఒక సరిహద్దు నిర్ణయసంఘాన్ని నెలకొల్పుతాడు. సరిహద్దు నిర్ణయసంఘంలో సభ్యత్వము, యీ సంఘం పరిశీలించవలసిన విషయాలు మున్నగునాటిని సంఘ సభ్యులతో చర్చించి నిర్ణయించడమ జరుగుతుంది.

సింధురాష్ట్ర శాసనసభ (యథాలోపియర్ సభ్యులను మినహాయించి) ఒక ప్రత్యేక సమావేశాన్నిజరిపి, తమకు కలసిన రాజ్యాంగవ్యవస్థను ప్రస్తుత రాజ్యాంగపరిమత్తే నిర్మించాలా? లేక ముందే పేర్కొనదగు రాజ్యాంగపరిమత్తు నిర్మించాలా? అనే విషయాన్ని తన అభిమతాను గుణ్యంగా నిర్ణయించుకొంటుంది. సరిహద్దురాష్ట్ర పరిస్థితినిగురించి ముచ్చటిస్తూ అట్లీ యిలా అన్నాడు. యావత్తు పంజాబురాష్ట్రంగాని, లేక అందులో ఒకభాగంగాని, ప్రస్తుత రాజ్యాంగపరిమత్తులో చేరకూడదని నిర్ణయించుకొనే పక్షంలో, వైపరీత్య పరిస్థితులు, తదితరవిషయాలు వీటినృష్టిలో చూస్తే, సరిహద్దురాష్ట్రం తన పరిస్థితిని పునరాలోచించుకొనడానికి తగిన అవకాశం కల్పించడం అవసరమన్న విషయం గూడా సుస్పష్టమే. బ్రిటిషుప్రభుత్వ పథకంలోని 4 వ పేరాలో ఉదాహృతమైనట్లు ప్రస్తుత రాజ్యాంగ పరిమత్తు లేర్పడనున్న రాజ్యాంగపరిమత్తు యీ రెండింటిలో దేనినిర్మించిన రాజ్యాంగ వ్యవస్థను తాము స్వీకరించాలి అనే విషయాన్ని సరిహద్దురాష్ట్రప్రజలు ఒకరిపై రెండవ ద్వారా నిర్ణయించుకోవాల్సి ఉంటుంది.

ఇలాగే సైనికపరిస్థితినిబట్టి, తన వైఖరిని పునరాలోచించుకొని యీ రెండింటిలో వలసిన రాజ్యాంగవ్యవస్థను స్వీకరించే అవకాశం బ్రిటిషు బెలూచిస్థాన్‌కు కూడా కల్పించబడుతుంది.

బెంగాలును విభజించాలనే నిర్ణయం జరిగిన పక్షంలో ముస్లింలు అధికసంఖ్యాకులుగా నివసిస్తున్న సిల్హెట్ జిల్లా అస్సాంలో ఉండిపోతుందో లేక తూర్పు బెంగాలులో చేరుతుందో ఒకరి పరెండం ద్వారా నిర్ణయింపబడుతుంది. సిల్హెట్ జిల్లామినహా, మిగతా అస్సాం రాష్ట్రమంతా, పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుత రాజ్యాంగ పరిమత్కార్యక్రమంలోనే పాల్గొంటూ ఉంటుంది.

ఇక బెంగాలు, పంజాబురాష్ట్రాలను విభజించాలనే నిర్ణయం జరిగేయెడల మే 16 వ తేదీ అమాత్యప్రకటనలో ఉదహరింపబడిన సూత్రం ప్రకారం లక్షజనాభాకు ఒక్కొక్క ప్రతినిధి చొప్పున ప్రజలు ఎన్నుకోడానికిగాను క్రొత్తగా మళ్ళీ ఎన్నికలు జరపడం అవసరం, అలాగే తూర్పు బెంగాలులో చేరిపోవడానికి సిల్హెట్ నిర్ణయించుకొనేటట్లయితే, అక్కడ గూడా యిదేమాదిరి ఎన్నికలు జరగవలసిఉంటుంది."

వీలైనంత త్వరగా అధికారాన్ని తమకు ఒప్పగింత చేయాలని భారతీయులు ఆకాంక్షిస్తున్నారు. ఈ ఆకాంక్షను వారు పదే పదే పునరుద్ఘాటిస్తున్నారు. భారతీయుల యీ ఆకాంక్షట్లే బ్రిటిషు ప్రభుత్వం సంపూర్ణమైన సానుభూతి ప్రదర్శిస్తోంది. లోగడ నిర్ణీతమైన గడువు యీ లోగా అధినివేశప్రతిపత్తితో ఒకటి లేదా రెండు సర్వస్వతంత్ర భారత ప్రభుత్వాలను నెలకొల్పి వాటికి అధికారాన్ని పూర్తిగా దత్తంచేసి 1948 జూన్‌కు ముందుగానే భారతదేశంనుంచి వైదొలగాలని బ్రిటిషు ప్రభుత్వం అభిలషిస్తోంది. ఈ ప్రకటం ఫలితంగా జరిగే నిర్ణయాల ప్రకారం యేర్పడే ఒకటిలేదా రెండు ప్రభుత్వాలకు అధికారాన్ని దత్తం చేయడానికి సంబంధించిన శాసనాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రతిపాదించుటకు బ్రిటిష్ ప్రభుత్వం సంకల్పిస్తోంది. భారతీయుల ఆకాంక్షను సాధ్యమైనంత త్వరగా సంతృప్తిపరచడానికి యింతకన్నా ఆచరణయోగ్యమైన ఉత్తమమార్గం వేరొకటి లేదు.

తమ ఆధిపత్యం కింద వున్న భారతభాగం బ్రిటిషు కామన్వెల్తులో కలసి ఉండాలా? లేక విడిపోవాలా అనేసమస్యను కాలక్రమేణా పరిష్కరించుకోడానికి భారతరాజ్యాంగపరిమత్తులకున్న హక్కుకు బ్రిటిషు ప్రభుత్వప్రకటన యేవిధంగాను హాని కలిగింపదు" అని ప్రధాని అట్లీ తన ప్రకటనను ముగించారు.

అట్లీప్రకటన ముగిసిన్నే వెంటనే ప్రతిపక్షనాయకుడైన విన్‌స్టన్ చర్చిల్ లేచి యిలా అన్నాడు:

"ఇప్పటికిప్పుడే ప్రధాని అట్లీ చేసిన ప్రకటన పూర్తి తాత్పర్యాన్ని గ్రహించడంగాని లేక దానివిలువను తూచి చెప్పడంగాని సభవారికి సాధ్యపడని మాట నా స్తవం. అసలు యీ ప్రకటనను అర్థం చేసుకోవడం కొంత కష్టంగా ఉన్నదని నేను చెప్పక తప్పదు. కాని ప్రభుత్వం వెలువర్చిన శ్వేతపత్రాన్ని సమగ్రంగా శ్రద్ధతో పరిశీలించాల్సిఉంది. అందులో యీతాత్పర్యాన్ని ఎక్కువగా సభవారు గ్రహించగలరు.

"పకాలంలోనే యీసమస్యపై మనం చర్చ జరపుతాం. ఈచర్చనిమిత్తం స్పష్టంగా ఫలానా తేదీని యిప్పుడే నిర్ణయించాలని నే నడగడంలేదు. కాని ప్రస్తుతానికి యీ విషయాన్ని నేను చెప్పవలసిఉంది. భారతసమస్యా పరిష్కారానికి నెహక్రిప్సు రాయబారవర్గం రెండు ప్రధాన పరతులను సూచించింది. ఒకటి వివిధ భారతరాజకీయపక్షాల మధ్య ఒకసంబడికకుదరడం, రెండవది ఒక నిర్ణీతకాలపరిమితి వరకు భారతదేశానికి అధినివేశప్రతిపత్తిని స్వీకరించడం, ఈ అధినివేశప్రతిపత్తి నను సరించి యావద్భారతదేశంగాని లేక అంతర్భాగంగాని బ్రిటిషు కామన్వెల్తులో ఉండడమా లేక విడిపోవడమా అనే విషయాన్ని స్వేచ్ఛగా నిర్ణయించుకొనే హక్కు వీటికి కల్పించడం—నా పరిపాలన కాలంలో యేర్పాటైన క్రిప్సు రాయబారవర్గం యీ రెండుపరతులను సూచించింది. చేటి బ్రిటిషుప్రభుత్వపథకం యీ రెండు పరతులను సంపూర్ణంగా సాధించగలిగినట్లు యిప్పుడు కనిపిస్తోంది. ఈ రెండు పరతుల స్వరూపంలో యేవిధమైనమార్పులు లేకుండా చెక్కుచెదరకుండా ఉంచబడినాయని తేలితే యీ సభలోని వివిధ పక్షాలవారు మనం యింతవరకు చేసిన ప్రకటనలకు, సూచించిన ప్రతిపాదనలను కట్టుబడి ఉండవలసిన బాధ్యత వారిపై నున్నది.

వచ్చే కొలదివారాల్లోగాని లేక నెలల్లోగా జరిగే సంఘటనలపైనే, యీ విషయాలపై మనకు తగిన నమ్మకం కుదరడం సాధ్యమౌతుంది.

దేశవిభజన ప్రాతిపదికపైనే, వివిధ భారత రాజకీయపక్షాలయధ్య సమాధానం కుదర్చబడినదనేవిషయం యథార్థం. ఒదంబడిక కుదరడానికి యిదే పునాది అని నేను తెలుసుకోగలిగాను. అయినప్పటికి, యీ భిన్నపక్షాలు, సహేతుకమైన వ్యవధిలోగా సమాలోచించుకొని, బ్రిటిషుకామన్వెల్తులో అంతర్భాగాలుగా ఉండడానికే నిశ్చయించుకొన్నట్లయితే, భారత ఐక్యత సురక్షితంగా ఉంటుంది. దురదృష్టమైన, విచిత్రమైన యీ బ్రిటిషు కామన్వెల్తులయందలో, వివిధ భారతజాతులు, సంస్థానాలు తమ ఐక్యతను సాధించుకోగలుగుతాయి.

లిస్టోవెల్ ప్రకటన

ప్రతికూలపక్షంవారి ఉపన్యాసాలు

లండన్, జూలై 3: అధికార బదిలీపై సంబంధించి బ్రిటిషు ప్రధాని అట్లీ కామన్సు సభలో చేసిన ప్రకటన చేశాడో అదే ప్రకటనను ప్రభువులసభలో భారతదేశ స్టేట్ కార్యదర్శి అయిన లార్డు లిస్టోవెల్ కూడా పునరావృత్తి చేశాడు.

ప్రకటనానంతరం ప్రతికూల పక్షం తరపున సాలిస్బరీ ప్రభువు ఉపన్యసిస్తూ, హిందువులు ముస్లింలు బ్రిటిషు ప్రభుత్వం యొక్క ఈ నూతన ప్రతిపాదనలకు అంగీకరించే పక్షంలో భారతదేశంలో మహా భీభత్సమైన విపత్తు ఒకటి నివారణ అవడమే కాకుండా బ్రిటిషు భారతీయ ప్రజల మధ్య ఉభయ పక్షాలకు లాభదాయకమైన రీతిగా ఇప్పటి అన్యోన్య సహకారమూ స్నేహపూర్వకమైన సంబంధ బాంధవ్యాలు వివిధస్థాయిలోకూడా అవిచ్ఛిన్నంగా కొనసాగే మహదవకాశం లభిస్తుందని అన్నాడు. ఈ ప్రతిపాదనలే గనుక సంపూర్ణంగా తిరస్కరించబడినట్లయితే భారతదేశం రక్త స్రవంతులతో ప్లావితమై ఘోరమైన వినాశానికి ఆస్పదం కావడం తథ్యం, అని సాలిస్బరీ ప్రభువు అన్నాడు.

"అత్యంత సునిశితంగానూ జటిలంగానూ ఉన్న ప్రస్తుత పరిస్థితిని సవికరణవ్యవస్థ ఇప్పుడు తమ ఉపన్యాసాలవల్ల మరింత క్లిష్టతరం చేయడం ఏకాత్రమూ భావ్యంకాదు. సరుతరమైన ఈ కార్యభారాన్ని నిర్వహించడంలో రాజప్రతినిధి ప్రదర్శించిన ఉత్సాహ సాహసాలను అచంచల స్థయిర్యాన్ని వేనోళ్ల ప్రశంసించవలసి యున్నది. ఇప్పుడు జరుగుతున్న రాయబారాలలో రాజప్రతినిధియనుసూచించిన ప్రభుత్వమున్నూ కృతకృత్యులు కాగలరని మేమందరము అకాంక్షిస్తున్నాము. కాని అయితే ఈ డాక్యుమెంటును కూలంకషంగా పరీక్షించడానికి మాకింకా కొంత వ్యవధి కావాలి.

ఈ సందర్భంలో మనం ఒక విషయం జ్ఞాపకం పెట్టుకోడం మంచిది. కాగితం మీద సంతకాలు చేయడానికీ, వాటిని ఆచరణలో పెట్టడానికి ఎంతో వ్యత్యాసం ఉన్నదని ఒక్కొక్కప్పుడు ఎంత మంచి సంతకాలు అయినా సరే, కార్యాచరణకు పూనుకొనే సరికి ఎక్కడ లేని చిక్కులూ వచ్చిపడతాయి. అందులో ముఖ్యంగా ఇటువంటి వ్యవహారాలలో జటిల సమస్యల సేకరం ఉత్పన్నం కాకతప్పదు. అదీగాక, ప్రభుత్వ ప్రతిపాదనలపై భారతీయ నాయకుల అంతిమ నిర్ణయాలు ఏమిటో, ఇంకా తెలియలేదు. కాబట్టి ప్రభువుల సభలోని ప్రతికూల పక్షంవారు, సమస్యా పరిష్కార సాధనకై ప్రభుత్వం ఇప్పుడు సాగిస్తున్న ప్రయత్నాలకు తమ మూలంగా ఏవిధమైన అభ్యంతరమూ అంతరాయమూ కలుగ కూడదనే ఉద్దేశ్యంతో ప్రస్తుతానికి మౌఖ్యం కల్పించుకోక పోయినప్పటికీ, ఉత్తరోత్తరా అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వము యొక్క విధానాన్ని ఖండించడానికి వెనకాడరనీ, ప్రభుత్వ విధానాన్ని నిర్మించే హక్కును మేము వదులుకోడం లేదనీ విస్పష్టం చేయగోరుతున్నాను. ఇందుచేత నేను ఇప్పుడు ప్రభుత్వ ప్రకటనపై చర్చ ఏర్పాటు చేయవలసిందని వెంటనే అడగదలచుకోలేదు."

లిబరల్ పక్షం తరపున పెర్త్ ప్రభువు ఉపన్యసిస్తూ, రాజప్రతినిధి ప్రశంసించే విషయంలో తాను సాలిస్బరీ ప్రభువుతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నానని, రాజప్రతినిధి బహు స్వల్ప వ్యవధిలో అత్యంత భారమైన కార్యాన్ని నిర్వర్తించాడనీ అన్నాడు. బ్రిటిషు ప్రభుత్వం నేటి అపరాన్నం కావించిన ప్రధానప్రకటనపై విస్తృతంగా చర్చలు జరపడానికిగానీ, సమగ్రమైన వ్యాఖ్యానాలు చేయడానికిగానీ ఇది తరుణం కాదనే తానూ అభిప్రాయ పడుతున్నానని పెర్త్ ప్రభువు చెప్పాడు. "బ్రిటిషు ప్రజలకు భారతదేశ స్వయంపరిపాలనయెడ ఎంత గాఢమైన ఆసక్తి అభిమానము ఉన్నప్పటికీ, ప్రస్తుత సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత యావత్తూ భారతదేశపు జనాభాలకే అప్పగించి వేయవలెనుగాని, ఈవిషయంలో మన మితిమీరిన పులుముకోకూడదు. బ్రిటిషుప్రభుత్వ ప్రతిపాదనలు భారతదేశంలోని ప్రజలకు సమ్మతమై, ప్రపంచంలోని ఏదేశానికిగానీ లేదా ఉపఖండానికిగానీ సంప్రాప్తించగల అరిష్టాలలోకల్లా ఘోరాతిఘోరమైన అంతర్యుద్ధారిష్టం ఈ ప్రతిపాదనలవల్ల నే గనుక నివారణ అయేపక్షంలో దానికి మేము తప్పకుండా హర్షిస్తాము; ఈప్రతిపాదనలకు జోహార్లు అర్పిస్తాము." లార్డ్ లిస్టోవెల్ కూడా రాజప్రతినిధి చేసినసేవను కొనియాడాడు. "ఈ రాయబారాలలో ఏమాత్రం జయం లభించినా, అది పూర్తిగా మౌంట్‌బాటెన్ చేసిన నిస్వార్థ కృషివల్లనూ ఆయన ప్రదర్శించిన కార్యదీక్షవల్లనూ లభించేదేనని చెప్పవలసిఉంటుంది"

సంస్థానాలు: లార్డ్ లిస్టోవెల్ వివరణ

లండన్, జూలై 4: ఇండియా మంత్రి లార్డు లిస్టోవెల్ లార్డుల సభలో క్రొత్త బ్రిటిషు పథకాన్ని వివరిస్తూ, ఈ ప్రణాళిక ప్రకారం సంస్థానాధీశ్వరుల స్థానం ఏమి అన్న విషయాన్ని విపులీకరించటానికి ప్రయత్నించాడు.

అధికారముపండి బ్రిటిషువారు వైదొలగిన తర్వాత సార్వభౌమాధికారము అంతరించును గాబట్టి సంస్థానములు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలి. అవి చేయగల్గినదల్లా పాకిస్థాన్‌లో వుండటమో హిందుస్థాన్‌లో వుండటమో తేల్చుకొనుటయే.

సంస్థానములు స్వతంత్ర అధినివేశరాజ్యములుగా నుండుటకు అర్హతగలదో లేదో అనగు చెప్పలేదుగాని, అటువంటి సంబంధములలోనికి దిగవలెనని ఇంతవరకు ఆలోచింపలేదన్నాడు.

నాయకుల సరిహద్దు ప్రజలు ఎక్కువమంది ముస్లిములు కాబట్టి వారిలో అధిక సంఖ్యాకులు పాకిస్థానులో జేరుటకే సమ్మతింతురనియు, కొన్ని వందలమైళ్ల దూరమున నున్న తూర్పు బెంగాలు అధిక సంఖ్యాకులైన ముస్లిములుకూడ పాకిస్థానునే పట్టుకు స్రేలాసదారనియు ప్రభుత్వ వర్గాలలో అనుకొంటున్నారు.

తత్ఫలితంగా ఈ రెండు ముస్లింరాజ్యాలకు మధ్యవున్న ఈ పెద్ద హిందూరాజ్యం ద్వారా నడవా అడుగుతారని ఊహిస్తున్నారు. కాని ఆవిషయం తేల్చవలసింది భారతీయులేనని బ్రిటిషు అధికారవర్గాల అభిప్రాయం. హిందువుల అట్లా నడవా యివ్వటానికి సుముఖులుగా వుండబోరని లార్డు లెస్టోవెల్ తన స్వంత అభిప్రాయం చెప్పాడు. నడవా యివ్వడం అసంభవమని బ్రిటనులో అనేకులు భావిస్తున్నారు.

అధికారదండ పూర్తిగానే, భారతీయులు పోరాటతత్వం. వెంటనే బ్రిటిషు సేనలను స్వదేశానికి తరలించుకోవాలనే ప్రభుత్వం ఉద్యోగస్థులకుతోందని లిస్టోవెల్ అన్నాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు. హిందూదేశానికి పొడుగాటి సముద్రతీరమే ఖండిగాని దాని సంరక్షించటానికి కావలసిన నావికాదళంలేదు. కొంత కాలం వరకు సముద్రతీరాన్ని రక్షించుటకు బ్రిటిషువారికి సహాయాన్ని భారతీయులు అర్థించవచ్చు. అట్లే కొన

నోటీసు

ఇందువల్ల సకలమైనవారికి తెలియ చేయునదేమనగా:—నా కక్షిదారుడు కర్నూలు గ్రామం కాపురస్తుడైన శ్రీ కట్టా లక్ష్మయ్యగారి కుమారుడైన సుబ్బయ్య అను నతడు దుర్వ్యాసములకు లోనై అనవసరమైన అప్పులు చేయుచు, ధనమును దుర్వ్యయము చేయుచున్నందున సదరు సుబ్బయ్యకు ఎవరైనను అప్పులు యిచ్చినయెడల అట్టి అప్పులకు నా కక్షిదారుడైన కట్టా లక్ష్మయ్యగాని కుటుంబీకులగాని జవాబుదారీగా వుండనేరరని గ్రహించగలరు.

కె. అచ్చయ్య శెట్టి,
బి.ఏ. బి.ఎల్. కట్టా లక్ష్మయ్య తరఫు వకీలు

వేలము నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా: అమెరికాలో కట్టబడి ప్రశస్తమైన ఇంజన్లతో ఉన్న లాంచీలు రామచంద్రి ఇన్సీనుసేటరేవులో 15-6-47 తారీఖున ఉదయము 8 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. వివరములకు మోటు ఇండస్ట్రీసు లిమిటెడ్, పోస్టు, రామచంద్రి అని వ్రాయండి.

కావలెను

ఫెయిర్ ప్రైసెస్ డిపో-
స్త్రీ మెటర్నిటీ హోం, రాజమండ్రి

ఒక లేడి డాక్టరు, ఇద్దరు ఆడ నర్సులు, ఒక కాంపౌండరు, ఇద్దరు మంత్రసానులు కావలెను దరఖాస్తుదారుల తమ వయస్సు, అర్హతలు, లోగడ అనుభవము వారికి కావలసిన జీతము తెలియపరచుచు 15-6-47 తేదీలోగా దరఖాస్తులు పంపుకొనవలెను.

డాక్టరు సి. గురుమూర్తి,
ప్రెసిడెంటు.

కోటిపిల్లిలంకల యేలం నోటీసు

శ్రీ విజయనగరం యెస్టేటు కోటిపిల్లి శాఖా మరతాళ్ళు లంకలు సిస్తుకు 1947 సంవత్సరం జూనునెల 11 తేదీలగాయతు 18 తేదీవరకు కోటిపిల్లిమకాంలో శ్రీయెస్టేటు దివానువారు బహిరంగముగా వేలం ప్రతిరోజు మధ్యాహ్నం చేయుదురు. కావలయు భోగట్టాకు కోటిపిల్లి శాఖా అమీనుగారికి వ్రాయవలెను.

PILES
Cured

పైలాన్ (మూలవ్యాధికి లోపలికి తీసికొను మందు) నాల్గుదినాలలో రక్తస్రావపుబాధను, శ్రమను పోగొట్టును. పదహారోజులలో నిశ్శేషముగా నివారించును. ప్రసిద్ధ ఔషధవిక్రేత లందరివద్ద రు 6/8- కు దొరకును.

పైలాన్-మాగ్జిన్ (లండన్) లి.
వారి ప్రాడక్టు.
సోల్ ఏజంట్లు: ఇండో-కాంటినెంటల్ ఫార్మస్యూటికల్సు ఏజన్సీ, 13, నోబుల్ ఛేంబర్సు, పార్శి బజారు వీధి, ఫోర్టు, బొంబాయి.

శాంతిభద్రతలను కాపాడవలసిందని ముస్లిములకు జిన్నా విజ్ఞప్తి

సరిహద్దు ఉద్యమాన్ని విరమించండని ఆదేశం

అంతిమనిర్ణయబాధ్యత ముస్లింలీగ్ కౌన్సిల్‌దేనని సూచన



న్యూఢిల్లీ, జూన్ 3: బ్రిటిష్ సార్వభౌమప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంపై అంతిమనిర్ణయాన్ని చేయవలసింది ముస్లిం లీగు కౌన్సిల్‌మాత్రమే నని చెబుతూ లీగ్ అధ్యక్షుడు జిన్నా ఈ సాయంత్రం రేడియో ఉపన్యాసంలో ఇలా తెలియజేశాడు. ఏది ఏమైనప్పటికీ ఈ పథకాన్ని బహుజాగ్రతగా, నింపాదిగా పరిశీలించి, దీనిలో వున్న అనుకూల ప్రతికూలాంశాలను తెలుసుకున్న తర్వాతగాని ఆఖరునిర్ణయానికి రానడానికి వీల్లేదు... కొన్ని ముఖ్యవిషయాలలో ఇది మా దృక్పథానికి అనుకూలంగా లేదు. ఇందులో వున్న కొన్ని అంశాలు మాకు సంతృప్తికరంగా వున్నవనిగాని, కొన్ని అంశాలతో ఏకీభవిస్తున్నామని చెప్పడానికి గాని అనుకోడానికిగాని అవకాశం లేకపోతున్నది. దీన్ని ఒక పరిష్కారమనే చెప్పవలెనో, లేదా రాజీ అనే పిలువవలెనో మనం పర్యాలోచన చేయవలసివున్నది. ఈ విషయమై లీగ్ కౌన్సిల్ నిర్ణయం ఈ విధంగా వుండవలెనని ముందుగానే నిర్ణయించదలుచుకోలేదు."

తాము సాగిస్తున్న ప్రశాంత శాసనోల్లంఘనోద్యమాన్ని విరమించవలసిందని సరిహద్దురాష్ట్ర ముస్లింలీగుకు జిన్నా విజ్ఞప్తిచేశాడు. దేశంలో శాంతిభద్రతలను కాపాడవలసిందని వివిధవర్గాలకూ, ముఖ్యంగా ముస్లిములకు హృదయ పూర్వకంగా విన్నవించాడు.

జిన్నా ప్రసంగం పూర్తిపాఠం

"ఢిల్లీలోవున్న ఈ రేడియో ద్వారా మీతో ముఖాముఖిగా మాట్లాడడానికి నాకీ అవకాశం దొరికినందుకు సంతోషిస్తున్నాను. రాజకీయాలను గురించి ప్రజలను సంబోధిస్తూ ఈ బలీయమైన రేడియో సాధనం ద్వారా మాట్లాడే అవకాశాన్ని అధికారతరుడికి ఇవ్వడం ఇదే మొదటిసారే నేమోనని నా అభిప్రాయం. ఇదీ శుభసూచకమే. వార్తాపత్రికలలో సర్జీవమైన అచ్చుద్వారా గాకుండా, సజీవమైన నోటిమాటద్వారా నా ఉద్దేశాలను, అభిప్రాయాలను మీకు ప్రత్యక్షంగా ఇకమీద ఎక్కువసార్లు తెలియజేయడానికి అవకాశం దొరుకుతుందని ఆశిస్తున్నాను. భారతదేశ ప్రజలకు అధికార ప్రదానం నిమిత్తం బ్రిటిషు సార్వభౌమ ప్రభుత్వంవారి పథకాన్ని ఇంతకుముందే బ్రాడ్‌కాస్ట్ చేసివున్నారు. పథక స్థూలస్వరూపాన్ని అందులో పొందుపరిచారు. మనం దాన్ని గురించి జాగ్రతగా ఆలోచించవలసి వున్నది. నల్లబైకోట్లనుంది ప్రజలు నివసిస్తున్న యీ పెద్ద ఉపఖండానికి సంబంధించిన క్లిష్టరాజకీయ సమస్యను పరిష్కరించడంలో చరిత్రాత్మకమైన నిర్ణయాలకు రావలసి వున్నదనీ, గంభీరమైన అంశాలను పరిశీలించవలసి వున్నదనీ విస్మరించకూడదు. మనం నిర్వహించవలసిన ఈ గురుతరమైన, జటిలమైన కార్యభారంతో పరిష్కారమైన మరొక సమస్య ఈ ప్రపంచచరిత్రలో నే లేదు.

ముఖ్యంగా భారతనాయకులపై గురుతరమైన కార్యభారం పడినట్లు ఎంచాలి. అందువల్ల అధికార దత్తత శాంతిప్రదంగానూ, క్రమపద్ధతిలోనూ సాగేటట్లు చూడడానికి మన సర్వశక్తిసామర్థ్యాలను కేంద్రీకరించడం అవసరం. దేశశాంతి భద్రతలను కాపాడవలసిందని ప్రతివర్గంవారికీ—ముఖ్యంగా యావద్భారతీయముస్లిం ప్రజానీకానికీ—అత్యంత హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ పథకంలో వున్న వివిధాంశాలనూ ఎంతో జాగ్రతగా పరిశీలించిన మీదట గాని మనం ఎట్టి నిర్ణయాలకూ రావడానికి వీల్లేదు. ఈ క్లిష్ట ఘడియలో మన బాధ్యతలను బుద్ధి కుశలతతోనూ, రాజనీతిజ్ఞతతోనూ నిర్వహించడానికి శక్తి ఇచ్చి దారి చూపవలసిందని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ పథకాన్ని సమగ్రంగా సర్వతో ముఖంగా దృష్టిలో పెట్టుకొని మనం కొన్ని నిర్ణయాలకు రావలసి వున్నది.

కొన్ని ముఖ్యాంశాల విషయంలో ఈ పథకం మన దృక్పథానుగుణంగా లేదు. ఇది మనకు సంతృప్తి కలిగించిందని గాని, ఇంగులువున్న కొన్ని అంశాలతో మనం ఏకీభవిస్తున్నామని గాని చెప్పలేము. ఏది ఎలా నైనప్పటికీ, ముస్లింలీగు కౌన్సిలు జూన్ 9 వ తేదీన సమావేశం కాబోతున్నది. లీగ్ కౌన్సిలు నిర్ణయం ఇలా వుండవలెనని నేనేమి చెప్పబోవడంలేదు. లీగ్ ఆ చారాన్ని బట్టి, సంప్రదాయాన్ని బట్టి, అంతిమ నిర్ణయాన్ని చేయవలసింది లీగ్ కౌన్సిలే. ఐతే, నేను చూసినంతవరకు న్యూఢిల్లీ ముస్లింలీగు వర్గాలలో ఈ పథకం పట్ల అనుకూల భావమే వున్నట్లు ద్యోతక మవుతున్నది.

వైస్రాయి ఎంతో సాహసోపేతంగా వివిధ శక్తులనూ ప్రతిఘటించ గలిగాడని నా స్వకక్షత ప్పడం లేదు. నిష్పక్షపాతంగానూ, న్యాయసమ్మతంగానూ ఆయన ప్రవర్తిస్తున్నట్లు నా మనస్సుకు తోచింది. కాబట్టి ఆయన నిర్వహించవలసిన కార్యభారాన్ని సులభం చేసి, అధికారాన్ని శాంతియుతంగానూ, క్రమపద్ధతిలోనూ భారతప్రజల స్వాధీనపరిచే విషయంలో మనం శక్తికొద్దీ ఆయనకు సహాయపడాలి.

బ్రిటిషుప్రభుత్వం ప్రకటించిన ఈపథకంలోని 11 వ పేరాలో, సరిహద్దు రాష్ట్రంలో 'రిఫరెండం' పెట్టి ఆ రాష్ట్రం 4 వ పేరాలో పొందుపరిచిన ఏ పద్ధతికి ఇష్టపడుతుందో నిర్ణయించవలసి వున్నదన్నారు ఈ 'రిఫరెండం' గవర్నర్ జనరల్ ఆధ్వర్యంకింద రాష్ట్ర శాసనసభలతో సంప్రదించే జరుగుతుంది.

సరిహద్దురాష్ట్ర ప్రజలు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులోనే చేరుతారో, హిందుస్థాన్ రాజ్యాంగపరిషత్తులోనే చేరుతారో ఈవిధంగా నిర్ణయమవుతుందన్నమాట.

విధిశేక ప్రారంభించిన శాంతియుత శాసనోల్లంఘనోద్యమాన్ని విరమించవలసిందని సరిహద్దు రాష్ట్ర ముస్లింలీగుకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ముస్లిం లీగు నాయకులు, మిగతా ముస్లిములు మనరాష్ట్ర ప్రజలు ఈ 'రిఫరెండం'ను ధైర్యంతో, విశ్వాసంతో ఎదుర్కొనేటట్లు కట్టుదిట్టం చేయవలసిందని కోరుతున్నాను. సరిహద్దురాష్ట్ర ముస్లిములంతా ఏకమై పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో చేరడానికే తమ వోటు ఇస్తారని ఆశిస్తున్నాను. ముసల్మానులలోని వివిధ తరగతులవారూ పక్షపాతాలను, చేదుత్యాగాలను అధిగమించడం తుండా వుండలేకపోతున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రస్త్రీలు పొందవలసిన



కోసం నిర్వహించిన ప్రముఖ పాత్రను కొనియాడకుండా వుండలేను. ఎవరి మీదా ఏ విధమైన తప్పిదం చేయడానికి ఇది సమయం కాదు. బాధితులకు, మరణించినవారికీ, ఆస్తిని కోల్పోయినవారికి నా గాఢ సానుభూతిని తెలుపుకున్నాను. సరిహద్దు రాష్ట్రం ప్రశాంతంగా 'రిఫరెండం' విధానాన్ని కొనసాగిస్తుందని నిశ్చయంగా ఆశిస్తున్నాను. సరిహద్దు రాష్ట్రం ప్రజల న్యాయమైన, స్వేచ్ఛాపూర్వకమైన, వాస్తవమైన అభిప్రాయాన్ని నిరూపించడానికే అందరూ ఆతృతిచూపాలి. శాంతిభద్రతలను కాపాడవలసిందని మరొకసారి అత్యంత హృదయపూర్వకంగా విన్నవిస్తున్నాను.

'వివిధవర్గాల విభిన్న కోర్కెలకు ఇది మధ్యేమార్గంగా వున్నది'

సర్దార్ బలదేవ్‌సింగ్ రేడియో ఉపన్యాసం

న్యూఢిల్లీ, జూన్ 3: "పరస్పర విరుద్ధములైన వాంఛలకు బ్రిటిషు ప్రభుత్వపథకం అతీతంగా ఉన్నది. ఇది రాజీగాదు; దీనిని నేను పరిష్కారమనే అంటాను ఇది ప్రతివారినీ ముఖ్యగా సిక్కులను అసలు సంతృప్తిపరచలేదు. అయినప్పటికి దీనిని భారతీయులు స్వీకరించాలని నా సలహా" అని సిక్కు నాయకుడు, భారత ప్రభుత్వ రక్షణశాఖాసభ్యుడు అయిన సర్దార్ బలదేవ్‌సింగ్ యీ సాయంత్రం బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో వెల్లడించాడు. కల్లోలాలను పురికొల్పే దుండగీండ్రను హెచ్చరిస్తూ, దేశంలో వివిధప్రాంతాలకు ఆయారాష్ట్రప్రభుత్వాలకు సహాయపడే నిమిత్తం పెద్ద సైనికదళాలు పంపామని సర్దార్ బలదేవ్‌సింగ్ తన ప్రసంగంలో తెలియజేశాడు.

సాయుధదైన్యాల నుద్దేశించి మాట్లాడుతూ "భారతదేశ గౌరవం మీ గౌరవమే నన్న సంగతి మరువకండి. ఈనాడు భారతదేశం ఒక అగ్నిపరీక్షకు గురియైంది. ఈ పరీక్షా సమయంలో చిత్తశుద్ధిగలిగి మీ శక్తివంచనలేకుండా భారతదేశానికి సేవ చేయండి" అని బలదేవ్‌సింగ్ ఉద్బోధించాడు.

"ఇతఃపూర్వంవలెనే భారత ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని సైనికులకు సర్దార్ హామీ యిచ్చారు.

'స్థిరసంకల్పంతో కొత్తకార్యక్రమానికి ఉపక్రమిద్దాం'

బ్రిటిషు పథకం స్వాతంత్ర్యపథాన ముందంజ కాగలదని నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 3: "మము ఈ పథకాన్ని ఆమోదించడానికే నిర్ణయించుకున్నాము. ఆమోదించవలసిందని ఏ. ఐ. సి. సి. కి కూడ సిఫార్సుచేయదలిచాము. సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధికై బాగా ముందంజవేయడానికి ఈ పథకం ఉపయోగిపడేటట్లున్నది. ఇతపెద్దమార్పును ఆచరణలో పెట్టే ముందు ప్రజల సంపూర్ణాంగీకారాన్ని పొందడం అవసరం. అందుచేత పరిశీలన నిమిత్తం ఈ ప్రతిపాదనలను ప్రజాప్రాతినిధ్యసంఘంఎదుట పెట్టవలసి వున్నది," అని పండిట్ నెహ్రూ బ్రిటిషుప్రభుత్వం ప్రకటించిన కొత్తప్రతిపాదనలపై ఈ రోజు ఢిల్లీ రేడియోనుంచి బ్రాడుకాస్టు జేస్తూ తెలియజేశారు.

"పర్యవసానంగా ప్రజానిర్ణయానికి బద్ధులమై వుండవలసిన అగత్యం వున్నప్పటికీ, మాకైతే మేము కొన్ని నిర్ణయానికి రావలసి ఆ నిర్ణయాన్ని అమోదించవలసిందని ప్రజలను సిఫార్సుచేయవలసి వున్నది."

"దూరదృష్టితో, స్థిరమైన సంకల్పబలంతో, సర్వసమగ్రతతో నూతన కార్యక్రమానికి ఉపక్రమిద్దాం....గత చరిత్రను విస్మరించి ఇంగ్లండుతో సౌహార్దపూర్వకమైన సహకారవిధానాన్నే ప్రాతిపదికగా పెట్టుకొని సంబంధాలను ఏర్పాటు చేసుకుందాం."

దౌర్జన్యధోరణిని అరికట్టడానికి ప్రభుత్వం స్థిరంగా సంకల్పించుకున్నదనీ, ఇప్పుడుగాని, ఎప్పుడుగాని రాజకీయలక్ష్యాలను దౌర్జన్యంద్వారా సాధించడం అసంభవమనీ కూడా నెహ్రూ స్పష్టపరిచారు.

పూర్తిపాఠం



తొమ్మిదిమాసములక్రితము నేను ఉద్యోగము స్వీకరించినప్పుడును మాట్లాడియుంటిని. మనమంతా మార్గమధ్యములోనే యున్నామని, గమ్యస్థానం దూరంగానే యున్నదని ఇప్పుడు చెప్పియుంటిని. మన మార్గము అనేక నిరోధములతోకూడియున్నదనీ మన ప్రయాణం పూర్తి అవటానికి ఇంకా చాలాదూరం వెళ్లవలసి యుండవచ్చునీ అన్నాను. భారతప్రభుత్వంలో పదవీస్వీకరణమన ఆశయం కాదు. జీతాన్ని అర్థనాదంగానూ ప్రయోజనకరంగాను చేయగల సర్వవిషయాలలోనూ అందరికి సమానమైన అవకాశము ఇచ్చుగల సమకాలీన రాజకీయవ్యవస్థనూ, భారతస్వాతంత్ర్యమును సంపాదించుటము మన ఆశయము. అప్పటినుండి గడచిన ఈ తొమ్మిదినెలలు అనేక కష్టనష్టులతోను ఆందోళనతోను కూడుకొనియున్నవి. అయితే ఒకసారి సింహావలోకనంచేస్తే ఈ కష్టనష్టములతోపాటు, కొంతే లభించాడా వచ్చినదని చెప్పగల్గుదము. మనదేశం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ ముందంజ వేసినది. సమష్టిలక్ష్యంలో కొంతి సాధించబడినది. కాని సామాన్యపౌరుని జీవితము అతిక్లిష్టతరంగా యున్నది. లక్షలాదిజనానికి తింకిబట్ట మొదలైన జీవితావసరాలు కరువైనవి. అభివృద్ధిప్రదమైన మన పథకము లనేకము సిద్ధముగా యున్నవి. దీనితోపాటు మనము నిత్యకలలు గంటున్న అనేకమహత్తర విషయములు ఇంకా సాధించవలసియున్నది. అనేకవిధాలుగా మనదేశము ఎదుర్కొనుచున్న కష్టములు మాకు తెలియును. ప్రభుత్వబాధ్యత వహించినవారిపైన పడ్డ భారము అత్యంతమైనది. కల్లోల ప్రాంతాలలో మనప్రజ అనుభవించిన దుఃఖాలను తెలుసుకొనినపుడు హృదయము జలదరించినది. మరణించిన వేలకొలదీ ప్రజ దానికన్న యాతనలను అనుభవించిన మనస్త్రీలను తలచుకొనినపుడు గుండెయందు దుఃఖభారముతో కృంగిపోవగలరు. వారి కుటుంబాలకు, తమ ఇష్టవాళ్లు పోగొట్టుకున్న వారందరికి నా సానుభూతిని తెలుపుచున్నాను. అంతటి ఆవాంతరము తిరిగి రాకుండా ఉండవలంగుకు మనమంతా యత్నించవలసి యున్నది. బాధితులకు మానవోచితమైన సహాయమును చేయగలమని హామీ ఇస్తున్నాను. ఈ బాధ్యతను స్వీకరించడానికి భారతదేశము తన ఉజ్జ్వల భవిష్యత్ స్వరూపాన్ని నిర్ణయించుకోగలదను ఆశ మాకు ఎప్పుడూ పోలేదు. కాని ఈ సమయంలో కార్యభారంచేత మునుపటిమాదిరిగా పల్లెపట్నాలంగు తిరిగి ప్రజ కష్టసుఖాలను స్వయంగా తెలుసుకోలేకపోయినందుకు విచారిస్తున్నాను. నేడు మరల భారతదేశవ్యక్తును సంపూర్ణముగా మార్చు ఒక చరిత్రాత్మకమైన సమయమున మీతో మాట్లాడుచున్నాను. ఇంతకుముందే బ్రిటిషుప్రభుత్వప్రకటన మీరు వినియున్నారు. భారతి

(తరువాయి చూడుడు)

బలదేవ్‌సింగ్ ప్రసంగం వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 3: ఇప్పుడు ప్రకటింపబడిన పథకము పరస్పర విరుద్ధములగు కోర్కెలకు అతీతమగుమార్గ మవలంబించుచున్నదనుట స్పష్టము. అది రాజీకాదు. పరిష్కారమని చెప్పదగును. అది ప్రతివానిని సంతోషపెట్టదు. సిక్కుల కది సంతోషము కలిగించునదికాదు. ఐనను అది చేకొనదగినదే, అని నేడు బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు భారతదేశ రక్షణశాఖసభ్యుడు సర్దార్ బలదేవ్‌సింగు గారు నేడు చెప్పిరి.

'నేడు, మన పితృపైతామహులుగుఆస్తిని, దేనిని మన జన్మహక్కుగా కోరుచుంటిమో ఆ స్వాతంత్ర్యమును పైకృతమగు అమూల్యనిధేపమును పొందుచున్నాము' అని చెప్పుచు సర్దార్ బలదేవ్‌సింగుగారిట్లనిరి:—

'ఈదినము ప్రమోదదాయకముగా నుండునని మనము ఆశించియుండుట సహజము. కాని ఈరోజు మనకు ప్రమోదదాయకమని తీసి నటించుట కేవలము పిచ్చిప్రయోజనము. మనము సంపూర్ణముగా సంతోషముగా నున్నామనుట యెంతమాత్రము నిజముకాదు. ఇట్టి మహాఘనుడు యింత భీతితోను, ఇంత దుఃఖముతోను కలుషితమైన సందర్భములు అపరూపముగా నున్నవి. అపురూపమని యెందు కనుచున్నానన్నగా, మనము పోరాడియుండినప్పటికి, ఈ పోరాటము దీర్ఘకాల తీవ్రపోరాటమైనప్పటికి స్వాతంత్ర్యమనెడి మనందరము కలిసి గానించిన అన్వేషణ మనలను ఒకరినుండి మరియొకరిని విడదీయవలసిన, చీల్చివేయవలసిన అవసరమేమీ లేకుండెను. ఇప్పుడు జరిగిన దిదియే. మన విభేదములచాయలు మనల వారించి దుఃఖభారాక్రాంతులుగా చేసినవి. మనము రెండు భాగములుగా చీల్చివేయుటకు మనము అంగీకరించితిమి. స్వాతంత్ర్యము లభించిన ఈ ఉత్సవ సమయమున పరస్పర సంఘర్షణలు, ఈ సంఘర్షణల ఫలితము ఘోరములు మనము చూచుచున్నాము. పొరుగువారు పొరుగువానిపై తలపడుచున్నాడు. నిరపరాధులగు వేనవేల ప్రజలు మరణించియున్నారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు యిందులేక, ఆశ్రయములేక ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు గ్రుమ్మరుచున్నారు. అనేక ప్రాంతములు చెప్పవలసినదాని ఆర్థిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక నష్టములకు గురియైనవి. మనస్థితి తిరిగి దామోదరుకొనువారిలో కూడిన ఒక కుటుంబస్థితివలె నున్నది నేడు మనము దౌర్భాగ్యస్థితిలో నున్నాము.

ఈ వంతకు కారణములు పదేపదే చెప్పుట అవసరము లేదు. మనలో ప్రతివానికి యేవో లోపములున్నవి. ఈ విషయమును మనము అంగీకరింపవలసియున్నది. మనలో ప్రతియొక్కరు అమూల్యమైనదానికి ఒక విలువ యొసంగితిమి. ఇందుల్లనే మనము ఒండొరులను ద్వేషించుకొనుచున్నాము.

కాని అది నిన్నటి విషయము. నిన్నటి వరకు మనము మన స్వప్న ప్రయోజనములలో నిమగ్నులై యుంటిమి. ఇప్పుడు ప్రకటింపబడిన పథకము పరస్పరవిరుద్ధములగు కోర్కెలకు అతీతమగుమార్గ మవలంబించుచున్నదనుట స్పష్టము. అది రాజీకాదు. దానిని పరిష్కారమని చెప్పదగును. అదిప్రతివానికి సంతోషము కలుగజేయదు. ఇతరులవిషయ మెట్లున్నను సిక్కులకు మాత్ర మది యెంతమాత్రము సంతోషము కలిగించదు. ఐనప్పటికి అది చేకొనదగినదే. దానిని అట్టిదిగా మనము స్వీకరించెదము గాక!

ఈ దృష్టితో చూచునపుడు ఈ పథకము మన కత్యంత ప్రేమపాత్రమగు మాతృభూమి యందలి అనేక సంతుష్టిత ప్రదేశములలో తాండవించుచున్న ఘోరవ్యాకులతను మాన్పగలదు. ఈ దృష్టితో విచారించిన యెడల ఈ పథకములో మన జాతీయ జీవితమునకు సంబంధించిన ప్రతి శాఖయందును మనము నిర్వర్తించవలసిన పనులు, మనకు మనము కలుగజేసికొన్న నష్టమును భర్తీచేసికొనుట మాత్రమేగాక, ప్రపంచ దేశములలో మన ప్రతిష్ఠను పెంపొందించుకొనుట కవసరమగు పనులు మనకు కనబడును.

మనము లీనవారము ఇప్పుడు మన వ్యవహారములు మన చేతులలోనే యున్నవి గనుక యికముందు మన ప్రజలను దగ్రులుగా నుండనివ్వరాదు. దేశ ఘనస్థితి నిర్మాణమునకై మనము చేయవలసిన పనులు, పెద్దని, చిన్నని అనేకము కలవు. అంతరంగిక కలహములవల్ల మన నాయకులదృష్టి మరల నప్పుడే అందరి కేలకు వారు చేయవలసిన పనులను వారు సమర్థముగా చేయగలుగునుగాని జ్ఞాపకముంచుకొనవలెను. మన ప్రజలకు అనేక అవసరములు కలవు. అనేక సంవత్సరములుగా యీ అవసరములను తీర్చినవా రెవ్వరు లేకుండిరి. మనము నిమిత్తపడి ఈ అవసరములను తీర్చుదము గాక! ఆ వలెను మనలను పీడించుచున్న కష్టములను తొలగించుకొనెదము గాక!

సోదరులుగా జీవింపుడు

సోదరులవలె లేదా యిరుగుపొరుగువారివలె మనము జీవించవలసియున్నది. మన దరము సుహృద్భావమున జీవించి, గ్రామములలో నైనను సరే, పట్టణములలోనైనను సరే సుఖజీవన సాధనమునకై ప్రయత్నించెదము గాక! ఇదివరలో మనమెంతైన కలహించి యుంటిమి. ఎంత కష్టమైన పొందియుంటిమి. ఇట్టి గతము నుండి మరలి మన భవిష్యత్తు ఉజ్వలమైనదిగా, మహత్తరమైనదిగా నుండుటకు పరస్పరము సహాయము చేసికొనెదము గాక! ద్భావ పూరితులగు స్త్రీ పురుషులందరికి, హిందువులకు, ముస్లిములకు, సిక్కులకు, క్రైస్తవులకు యితరులకు నే నొసంగు సలహాయిదియే సహనమునకు తావుగాంచిన ఈ భూమిలో మన పూర్వీకులు కలసి జీవించు చుండిరి. ఇరుగుపొరుగు వారివలె సఖ్యభావమున జీవించుచుండిరి. ఇప్పుడు ప్రారంభ మనుచున్న ఉజ్వల భవిష్యత్తు నెదుర్కొనగలుగుటకు మన పూర్వీకుల పూర్వ మహిమను పునరుద్ధరించుదము గాక! ప్రస్తుత సమయమున మనము విడివిడి గానుండెదము చిన్నప్పటికీ ఆర్థికముగాను, వైద్యకముగాను, ఆధ్యాత్మికముగా మనలకు సమానమగునది విశేషము నుండుటచేత మన పథకము మనకు సాయపడుతుంది. దీని మనము జాగ్రత్తగా చూచినంతసేపు మనకు బంధించునుం. దీనిని యథాతథంగా చూచుటకు గత దౌర్భాగ్య చరిత్రను మనము మరచిపోవలెను. త్రికరణశుద్ధిగా నే నీమాటలు చెప్పుచున్నాను. కొందరికి మానవులకు దురదృష్టములు కలిగినప్పుడే తమకు లాభము కలుగునని ఊహించు క్రూరులు మనలో నున్నారు. విషయము నేనెరుంగనిది కాదు. దీని మనము జయించవలెను. త్వరలో వారికి జరిగిన శాస్త్రయోజనము నిశ్చయము. శాంతిభద్రతలను కాపాడుటకును, కొనసాగుచుండెడి సందర్భములను చేయుటకును మేము శ్రమపడుచున్నామని మీరు విశ్వసించుచున్నారు. గత కొలదివారములలో ఆయుధ సహితులగు వారితో కూడిన పెద్ద సైనికదళములు నీలో ప్రభుత్వ సహాయార్థము దిగుమతి చేయబడియున్నవి. ఈ సైనికులు విశ్వాసపాత్రులు అవసరమైనవారికి వారు సహాయము చేసెదరు. సమస్యాత్మక ప్రాంతములలో వారు శాంతిభద్రతలను అప్రమత్తతతో కాపాడెదరు. వీరిని మీ మిత్రులుగా భావించవలెనని కోరుచున్నాను. అతడు మీకు తప్పక సహాయము చేయును.

సైనికులకు హెచ్చరిక

ఇక నా సైనికులు, సైనికులు, జైమానికులకు నాల్గుమాటలు చెప్పెదను, ప్రస్తుత సమయమున భారతదేశములో జరుగుచున్న మహత్తరమైన సంఘటన ప్రభావము మీపై కనబడుటలేదని చెప్పలేము. రాజకీయ సంబంధమైనట్టి అనేక మార్పులు జరుగుచున్నవి. ఇవి మీకు సంబంధించియుండును. క్రమశిక్షణ పొందినవారుగా

(4 వ పేజీ చూడుడు)

ప్రజాదరణ పొందిన మా "టీరోజ్" సబ్బుల అనుకరణములను చూచి మోసపోకుడు.

ఆకస్మికమైన తావి, సుఖానుభవము, పేరొందిన హిమాని ప్రాణక్షుణ్ణతను క్రమముతప్పకుండ వాడుచున్న ఫలితము.

★ హిమాని

స్కిన్ & గ్లిసరైను సబ్బు

నవీన అందమును పెంపుచేయును

హిమాని వర్క్స్ ★ కలకత్తా

మద్రాసు ప్రెసిడెన్సికి సోలే డిస్ట్రిబ్యూటర్లు:

ఎం. కే. ఏ. అండ్ కంపెనీ, 21, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప స్వదేశీ బ్యాంకింగు స్థాపన కార్యాలయం" (స్థాపితము:—1911 డిసెంబరు)

చెల్లించబడిన మూలధనం	రూ 5,25,00,000	వసూలైన మూలధనం	రూ 2,61,73,725
అమ్మకపడిన మూలధనం	రూ 5,25,00,000	నిధులు, రిజర్వు ఫండులు	రూ 3,70,89,700

తేది 31 12 46 నాటి పద్దుల ప్రకారం మొత్తం రూ. 1,13,52,23,000.

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీ రోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 360కి పైగా బ్రాంచీలు, వేలకొలదిగా ఏజంటులు గలవు. మాసేజింగు డైరెక్టరు: హెచ్. సి. కాప్టెన్, టి. సి. డైరెక్టర్లు:— సర్ హెన్రీ హోమీ మోదీగారు, కె. వి. యిం. (వైస్రాయ్), శ్రీ హరిదాస్ మూరార్జీదాస్ గారు, శ్రీ టి. సి. పాలగారు, డి. రోబర్ గారు, శ్రీ బి. జి. దాస్ కంగారుగారు, శ్రీ హర్ మొహమ్మద్ ఎం. పిరోజీగారు, శ్రీ రాఘవేంద్రరావుగారు లాంగారు. చరంగే ముల్ రాజ్ఖత్రీగారు, శ్రీ హెచ్. ఎఫ్. కమిసారియట్ గారు, సర్ అర్దేషిర్ దలాల్, కె. సి. ఐ. ఇ. ఇండియన్ పరిపాలకులు:—బాంబే బ్యాంకు కె. పెంగర్సు, కుడికాంకి బ్యాంకు కె. న్యూయార్కు. పరిపాలకులు:—కి న్యూయార్కు ప్రస్టు కు. అన్ని విధములైన బ్యాంకు వ్యాపారములు చేయబడును. మరకలకు, వారి కిరిగినుడు. ఇండియా బ్రాంచీలు:— అజోని, అర్లెప్పి, ఆర్వాయి, అంబాసముద్రం, కుంబకోణం, బెజవాడ, కాకినాడ, కన్నమూరు, చిదంబరం, మైదాపేటరు (మద్రాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కొచ్చిన్, కడప, ధారాపురం, కోన్ (దోబాగుం) కిండిగల్, యేలూరు, ఎర్నాకులం, ఎర్రోడు, ఫరూకాబాద్, గుంటూరు, కరూర్, కొట్టాయం, కోయంబత్తూరు, (బాంబాయి) లాంగారు, కర్నూలు, మాంబలం రోడ్, (మద్రాసు), మధుర, నంద్యాల, పాలక్కాడ్, పాలక్కాడ్, రాజమండ్రి, రాజపాలయం, (రాజాంపేటల్లా) శేలం, శాలేవల్లి, శాలేవల్లి, సెవెంకోటి, తంజావూరు, తేని, తిరువన్నామలై, తిరుచ్చూరు, తిరువారూర్, తిరువన్నామల్లి, ట్రిచూరు, వేలూరు, ఉడుమలపేట, వదియపాళయం, విజయవాడ, విశాఖపట్నం, వినుకొండ, వెంకటగిరి, వెల్లూరు, వర్తూరు.

ఈ బ్యాంకుయొక్క సబ్సిడియరీ కంపెనీ ఎక్స్చేంజీలు మరియు బ్రోకర్ వ్యాపారము చేయును.



ప్రత్యేకమైన

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్లు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి

మధుర మిల్లు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.

మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంటి నూళ్లు - చీజ్ యారన్సు

పడుగునూలు - కోయారన్ - కార్డుయారన్

కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,

మదురై.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని సెక్రటరీయేట్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

మీలో తయారుచేయుము

Edited, Printed & Published by S. Sarabha Prasad at the Andhra Patrika Press, No. 2, Thambu Chetty Street, G. T. Madras.

'ప్రకాశం పబ్లిక్ హాల్' నిర్మాణయత్నం

బెజవాడ పౌరులకృషి

బెజవాడ, మే 27: నిన్నటి సాయంత్రం 6 గంటలకు గాంధీ నగరంలో జరిగిన పౌరమహాసభయందు, బెజవాడ నగరములో ప్రజోపయోగము నిమిత్తం ప్రాముఖ్యస్థానాన "ప్రకాశం పబ్లిక్ హాలు" అను పేరుతో నొక హాలును నిర్మించి, అందు కలియుగ భీమ కోడె రామమూర్తి వసతి గృహమున్నూ, రఘుపతి వెంకటరత్నం రీడింగురూమున్నూ నిర్మాణము గావించుటకును, ఇందునిమిత్తం అందరికి అనుకూలముగ నుండునట్లుగా ప్రతివారినుండి ఒక రూపాయి వంతున విరాళము వసూలు చేయుటకును, ఈ పని అతి త్వరలో ప్రారంభించుటకును తీర్మానించుచూ పుర ప్రముఖులతో నిర్మాణ సంఘము ఏర్పాటు గావింపబడెను.

ఈ సభకు మాజీ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ దోనేపూడి రామసుబ్బయ్య చౌదరి గారు అధ్యక్షత వహించిరి.

ఈ సంఘము "ప్రకాశం పబ్లికుహాలు నిర్మాణసంఘము" అను పేరుతో వ్యవహరించుటకును, ఈసంఘమునకు శ్రీయుతులు జీ. బు వెంకయ్య నాయుడు గారు అధ్యక్షులుగను, ఆలపాటి రాధాకృష్ణమూర్తిగారు ఉపాధ్యక్షులుగను, పెద్దప్రోలు సూర్యనారాయణరావుగారు ప్రధాన కార్యదర్శిగను, డా॥ ఎస్. ఎస్. యాజిగారు సంయుక్త కార్యదర్శిగను, దోనేపూడి రామసుబ్బయ్య చౌదరిగారు కోశాధిపతిగను మరిపన్నెండు గురు సభ్యులుగను ఎన్నుకోబడిరి. ఇంకను అవసరమనువారిని కో-ఆప్టు చేసుకొనుటకు ఈ సంఘమువారికి అధికారమొసంగబడెను. వసూలైన ద్రవ్యమును ఆంధ్రా బ్యాంకులో నిలవయుంచి ఖర్చుపెట్టుటకు తీర్మానించబడెను. ఈ సంఘములో అన్నిపక్షములవారు సభ్యులగనుండి ఈ కార్యకలాపమును నిర్వహింప సమకట్టుట శ్లాఘనీయము.

చిత్తూరుజిల్లాలో పంచదార సరఫరా

తిరుపతి, మే 31: చిత్తూరుజిల్లాలో పంచదారస్టాకు ప్రస్తుతం శూన్యం. ప్రభుత్వంవారికి ఈసంగతిని తెలియజేసియున్నాము అనీ చిత్తూరుజిల్లా కలెక్టరుగారు ఈ దినము పత్రికావిలేఖర్లతో మాట్లాడుతూ అన్నారు. ప్రభుత్వమువారిని సమీపంలోని జిల్లాలనుండియైనను సప్లయి చేయవలసినదిగా కోరియున్నట్లును కలెక్టరుగారన్నారు. (స్వ. వి.)

జిల్లాలో ఆహారపరిస్థితి అభివృద్ధిచెందుతున్నది.

ధాన్యసేకరణ తీవ్రంగా జరుగుచున్నది అన్నారు. (స్వ. వి.)

పుంగనూరు తా॥ కాం॥ కమిటీ

పుంగనూరు తాలూకా కాంగ్రెసు సంఘ సమావేశము గత మే నెల 30 తేదీ పగలు 2 గంటలకు చేడిల్లిలో జరిగినది. సమావేశమునకు చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులగు శ్రీ సి. రామిరెడ్డి గారు హాజరైరి.

జూను 19 తేదీని పుంగనూరు పరానున్న ఆంధ్రకేసరి శ్రీ టి. ప్రకాశంగారికి సముచిత సన్మానము చేయుటకు సన్మాన సంఘము ఏర్పాటు చేయబడెను.

వై. నారాయణరెడ్డిగారి నిర్మాణమునకు సంతాపమును తెలియజేయుచు తీర్మానము చేయబడెను.

నెల్లూరుజిల్లా కంపౌండర్ల సంఘంవారి కోర్కెలు

నెల్లూరు, మే 27: నెల్లూరు జిల్లా గవర్నమెంటు ఆసుపత్రుల కంపౌండర్ల సంఘసమావేశము మే 24 న స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో జరిగినది. జిల్లా డాక్టర్ డా॥ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబుగారు ఈ సభకు అధ్యక్షతవహించిరి.

ఇటీవల ప్రభుత్వమువారు కంపౌండర్లకు నిర్ణయించిన జీతములు వారికి కేవలం ఆశాభంగము కలిగించివనన్నీ ఈనిర్ణయములో వారియొక్క సామాన్య విద్యాయోగ్యతలున్నూ, వారిప్రతిభకి అవసరమైన యోగ్యతలున్నూ, ఎంతమాత్రము గానియాలోచింపబడలేదనిన్నీ, పర్జన్, జనరలుగారు యిందునుగూర్చి అవసరమున పరిణామ జరుగునట్లు ప్రభుత్వమువారికి నివేదించవలసిందిగా కోరుతూ తీర్మానించిరి. (స్వ వి.)

వివాహం

గుంటూరు, మే 31: ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ నేతి వెంకటచలపతిరావుగారి స్వగృహములో వారి ద్వితీయ పుత్రుడు చి॥ నారాయణమూర్తికి, శ్రీ పిలుట్ల భావనారాయణగారి కూతురు సౌ॥ సీతామహాలక్ష్మికి వివాహము వైభవముగా జరిగెను. కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు ప్రచారకులు ఈ వివాహమునకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిరి. శ్రీయుతులు మద్దిసుదర్శనం, గుంటూరు నరసింహారావుగారు ఈ వివాహమునకు హాజరయ్యారు. (స్వ. వి.)

అ. భా. ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం

హైద్రాబాదు, జూన్ 2: అ. భా. ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం నేడిక్కడ సంఘసాధ అయ్యంగారుగారి అధ్యక్షతను సమావేశమై కేంద్ర వేతన సంఘం వారి యొక్కయు, కేంద్ర సలహా సంఘం యొక్కయు నివేదికల సమంపరించి ఉపాధ్యాయుల స్కేళ్ళను అభివృద్ధి చేయాలనీ, యజమాని సంఘాలు కేవలం తాత్రమువేత స్కేళ్ళలో వ్యత్యాసంఉండకూడదని తీర్మానించిరి.

ఉపాధ్యాయుల స్కేళ్లను పెంచగలందులకు రాష్ట్రప్రభుత్వాలకు తగిన ధనసహాయం చేయవలసిందని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానము చేశారు.

బెంగాలీ ఉపాధ్యాయుల సంఘం దక్షిణ భారత ఉపాధ్యాయుల సంఘం ఇప్పుడు అప్పుడే సమ్మె చేయకూడదనీ సమస్యా పరిష్కారానికి ఇంకా కొంత మారం ప్రయత్నాలు చేసి చూడవలెననీ మరో తీర్మానంలో సలహా ఇవ్వడమైనది.

డిసెంబరు 28 వ తేదీ లగాయతూ 31 వరకూ జరుపదలచిన వార్షికసమావేశాన్ని తమ సంస్థానంలో జరుపవలసిందని రేవా ప్రతినిధులు పంపిన ఆహ్వానాన్ని అంగీకరించడమైనది. అక్టోబరు 4 నుంచి 10 వరకూ జేశేమంతేటా "విద్యావారం" జరపవలెననికూడా తీర్మానించారు.

దివితాలూకా ప్రాథమిక ఉపాధ్యాయుల కోర్కెలు

అవనిగడ్డ, మే 26: కృష్ణా జిల్లా దివితాలూకా అవనిగడ్డ గ్రామమునందు దివీసీమలోనున్న వివిధ మేనేజిమెంట్లలోని ప్రాథమిక ఉపాధ్యాయులు షుమారు 150 మంది ఏకేశ్వరపు కృష్ణమూర్తిగారి అధ్యక్షతన మే 24 సమావేశమైరి. శ్రీమతి మద్దుపంటి రత్నమాంబగారు శ్రీ వేగారి జోగప్ప బి. ఏ ఎల్. టి. శ్రీ చిరువోలు రాధాకృష్ణయ్యగారలు నిరక్షరాస్యతా నిర్మూలమును గురించి ఉపాధ్యాయుల యిక్కట్టులను గురించి ఉపన్యసించిరి.

ప్రతి ఉపాధ్యాయుడు కనీస జీతము రు 50-0-0 లకు తక్కువ కాకుండా యుండవలెనని వివిధ మేనేజిమెంట్లను రద్దుచేయుచు ప్రభుత్వమే బాధ్యత వహించవలెనని తీర్మానించిరి.

(స్వ. వి.)

ఆంధ్రదేశ గ్రంథాలయాలు ప్రభుత్వపు గ్రాంటు

పడమటిలంక, మే 25: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు ఇలా వ్రాస్తున్నారు: 1947-48 సం॥ నకు గ్రంథాలయాలు ప్రభుత్వపు గ్రాంటు కొరకు దరఖాస్తు పెట్టకొను సమయం దగ్గరకు వచ్చింది. ఈ సంవత్సరం వ్రాతగా గ్రాంటు పొందగోరే గ్రంథాలయాలు (పంచాయతీ, రిజిస్టర్డు) స్థానిక స్కూళ్ల డెప్యూటీ ఇన్స్పెక్టర్లచే తమ గంథాలయాన్ని తనిఖీ చేయించి, తమ గ్రంథాలయం సంవత్సరం పైనుంచీ పనిచేస్తున్నట్లు గ్రామప్రజలకు ఎక్కువగా ఉపయోగ పడినట్లు వారిచేత రిపోర్టు వ్రాయించి వుంచుకోవలెను. పదరు రిపోర్టును దరఖాస్తు తోపాటు పంపవలసి వుంటుంది.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సభ్యులుగా చేరిన రిజిస్టర్డు, పంచాయతీ గ్రంథాలయాలు, దరఖాస్తులు, ఎప్పుడు, ఎవరికి, ఏవిధంగా పెట్టవలెనో సేరుగా తెలియపరచెదము. ఈసంవత్సరం ప్రభుత్వగ్రాంటు కోసం దరఖాస్తులు పెట్టదలచిన గ్రంథాలయాలవారు తమ చిరునామాలను మాకు తెలియజేయగా సర్వజిత్ సంవత్సర చందాలను "కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం, పడమటలంక (వయా) బెజవాడ" అనే చిరునామాకు పంపవలసినదిగ కోరుతున్నాము.

కాంగ్రెస్ చరిత్ర

ఖమ్మంమెట్టు ప్రభాత్ ప్రచురణ సమితివారు శ్రీ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని సందర్శించి, కాంగ్రెసు చరిత్ర రెండవ భాగం తెలుగు అనువాదం ముద్రించుటకు అనుమతి తీసికొనినారు. శ్రీ కొడాలి ఆంజనేయులుగారు కాంగ్రెసు చరిత్రను తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈ మాసాలలో పుస్తకాలు తయారుకావచ్చును.

ఈ ప్రచురణ సమితివారే డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రచించిన "గాంధీ, గాంధీవాదం" అనే పుస్తకాన్ని తెలుగులోకి అనువదించి ముద్రింపించారు.

పొన్నూరు

నిడుబ్రోలు, మే 31: పొన్నూరు డిప్యూటీ తహశీల్దారు శ్రీ చీరాల కామేశ్వరరావుగారు నిడుబ్రోలు కొండముదిప్రాంతములనుంచి బ్లాకుమార్కెటులో అమ్మకొనుటకు బండ్ల మీద పర్మిట్లు లేకుండాపోవుచున్న 216 బస్తాల ధాన్యమును పట్టుకొని స్వాధీనపరచుకొనిరి.

(స్వ. వి.)

వేలము ప్రకటన

ఇద్దవారకు మిగుతరికి బట్టాలు కుట్టి సప్లయిచేసిన కంట్రాక్టుతో లూకు మిమన్లు అనగా త్వరగా కుట్టునటువంటి, సింగరు పప్పు సమారు 200 మిషన్లు మంచి ఆర్డరులో నుండునటువంటియున్ను ఆఫీసు మేజాలు, కుర్చీలు, బెంచీలు, బల్లలు, గార్లు, బోర్డులు, కోర్టులు స్టీలు పంపులు, గంబూట్సులు, గాసు ప్లాంట్లు, దీపాలు, కాలీ డ్రమ్ము, రంగులు, వార్నిషులు, కీలు సాపలు, నీళ్ల పంపులు, గర్డరు తుండ్లు, ఎలక్ట్రిక్ వోయర్లు, అలమినియం పాత్రలు, మోటారు సామానులు మొదలైనవి 1947-వ సం॥ జూలై నెల 7, 8-వ తారీఖులలో బహిరంగముగా ఎదరాను, మౌంటు రోడ్డు, కంబరు 9, అనోపియేటెడు ఏజన్సీ వారి ఆఫీసువద్ద వేలము వేయబడును. వేలము జాపితా తయారగుచున్నది. కోరిన వారికి పంపబడును.

GALLEY & Co.,
Govt. Auctioneers, 1/28, Genera Patters Road, Mount Road,
375, Esplanade, Madras.

శాక్రైన్ టాబ్లెట్లు "ఎస్టీ బ్రాండ్"

మా క్రొత్త మెషినరీ, తాజా సరకులు, రావడంతో ½ గ్రెయిను తూకం కలిగిన 100, 200, 500, 10,000 మాత్రలు కలిగిన సీసాలలో పైటాబ్లెట్లు సప్లయిచేయగల పరిస్థితిలో వున్నాము. ఇకనుంచి ఎట్టి ఆటంకాలూ లేకుండా మా రెగ్యులర్ ఖాతాదార్లకు సప్లయిచేయగలము.

మీ ఎంక్వైరీలను పంపుడు.

TABLETS LTD.,
POST BOX NO. 67,
MADRAS.

కావలెను

మద్రాస్ పట్టణమున ఆంగ్లము తరవము నూట్లాడగల్గిన ఆంధ్రుడు జె. డబ్ల్యు. డిపాన్ క్రైక్ టానిక్ సేల్సుమన్ పనికి కావలయును నుంచి వేతన మొసగబడును. మద్రాసు నివాసులు మాత్రమే దరఖాస్తులు వారాయోగ్యతలతో 15-6-47 తేదీకి మించకుండ యీ ఎడ్రసుకు పంపవలయును.

వి. యస్ నారాయణ సన్సు,
H. O కాకినాడ,
తూర్పుగోదావరిజిల్లా.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు: మద్రాసు.

బ్యాంకు హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను మూడు, నాలుగు నెలలకు రు 10,000/-లు అంతకు మించిన మొత్తాలకు యీ దిగువ పర్మీ పట్లకు డిపాజిట్లు ఇప్పుడు స్వీకరింపబడుతవి.

3 నెలలు సంవత్సరానికి 2¼%

4 నెలలు సంవత్సరానికి 2½%

గోపాల అయ్యర్,
సెక్రటరీ, మద్రాసు

IBN/102

రు. 500 బహుమతి

1. వశీకరణ యంత్రము:— ఈ యంత్రమును ధరిస్తే శత్రువులు గూడా వకులగుదురు ఖరీదు, వెండిది రు. 3/- అచ్చమైన బంగారం రు. 10/- రాగిది రు 2/-

2. లక్ష్మీయంత్రము:—దుష్టగ్రహాలను తొలగించి నిరుద్యోగులకు ఉద్యోగాన్నీ, ఉద్యోగస్థులకు ప్రమోషను, వ్యాపారంలో లాభము, లాటరీలో విజయము మొదలైనవన్నీ యిచ్చి అదృష్టవంతులుగా చేస్తుంది. ఖరీదు వెండిది రు. 3/- అచ్చమైన బంగారుది రు 10/- రాగిది రు. 2/-

ఇది అబద్ధమని ఋజువు చేయువారికి రు. 500 బహుమానం మిన్నబడును 6a(2-72)

Prof. Bengal Mesmerism House
Hoshiarpur. (A. P. M.)

మనసారవందీ

ఎరుపు, తెలుపు, పసిమి, చురుకుగల అంటు శీలరుమువ్యాదులను బందించును. సీసా రు 2-4-0 నమపానమునకు చందివి అత్తరు సీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదనమాలం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రకటన

ఆనకాపల్లిలో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్రవారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ కె. భీమేశ్వరరావుగారిని శ్రీ గ్రంథికన్నయ్యపంతులుగారి స్థానే 5-6-47 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమించియున్నాము.

మేనేజరు
ఆంధ్రపత్రిక, మద్రాసు

FOR SALE

English Welding Set

Battery Operated,
Welds all Metals,
Develops 7000 Degrees Heat,
PRICE NOMINAL.
DALMIA Ltd.,
T' Nagar — Madras.

ధనేదియా మిక్చర్

సెగరోగములనుగ్యారంటీగా నుదుర్చును.
సీసా 1 కి రు. 3-0-0
దుర్గా మెడికల్ హాల్, బెజవాడ.

గొంతులో ధూళి చేరిన అపాయము!

వాతావరణము ధూళిమయమైన మీ గొంతుకు స్వాభావికమైన రక్షణ మాత్రమే చాలదు.

మీగొంతు కేసుమ. ఎండి కాలి పట్లనుమ. మాంసము ముద్దయై క్రుమ్మనును. క్రిములు తూడి క్రుమ్మను ప్రాకును. గొంతులో వచ్చు అంటే శోధరలకు కారణము.

గొంతుయొక్క ఎండుటను తొలగించును. ఒక "సాంటే పేస్టిల్" వ చప్పరించుము. తక్షణమే గొంతులో ఒక విచిత్రమైన పొర ఏర్పడి క్రిములు నుండి వాటిల్లిన అపాయమును పోగొట్టును. నవ, దురద మాయమగును.

సాంటే పేస్టిల్స్ తీరి పదార్థమంతా ఇంపుగానుండును. గొంతు మరియు లోమ్ము గాళములకు రక్షణ యొసగి, ఉపశమనమును గలుగజేయును. ఒక డబ్బా కొనుడు. వెల ఒక రూపాయి. అందరు కమిస్టులవద్ద, అన్ని స్టాళ్లలో దొరకును.

సాంటే పేస్టిల్స్ మీకు చేయమేలును మీరే గ్రహించగలరు.

SANTÉ PASTILLES

తయారించువారు:
కౌంట్రీ అండ్ కంపెనీ లిమిటెడ్ - ఇంగ్లాండు.

Rings

మూడు వజ్రాలు రు. 475	మూడు వజ్రాలు రు. 975	ఐదు వజ్రాలు రు. 685
రూబీ, 2 వజ్రాలు రు. 685	సోలిటెయిర్ రు. 700	మూడు రూబీలు, 2 వజ్రాలు రు. 835
శాఫైర్, 2 వజ్రాలు రు. 300	ఎమరల్డు, 12 వజ్రాలు రు. 1,350	సోలిటెయిర్ రు. 1,500

P. ORR & SONS, Ltd. MADRAS.



శుభ్రపరుపపడి - ఉపశమనం పొంది - మాన్పబడినవి

శీఘ్రంగా, క్షేమప్రదంగా మానుటకు ప్రఖ్యాత విషనివారక చర్మసంజీవనము జాంబక్ నుపయోగించుడు. జాంబక్‌లోని శుద్ధిచేయబడిన ఓషధీతైలములు అద్భుతముగా శమనపరచును. విషపూరితమగు కుళ్ళుపుళ్లలోని క్రిములను తొలగించి, శుభ్రపరచి, పాడయినచర్మమును శీఘ్రముగా తిరిగి ఆరోగ్యవంతముగా జేయును. మొటిమలు, క్రిమికోటులు, మెదలగు వాటిల్ల కలిగే చర్మవ్యాధులు, గాయములు, ఏసుగుజ్జి, కాళ్లు, పాదాల మంటలు, సోరియాసిస్ మొదలైన వాటి కన్నింటికి జాంబక్, ప్రపంచఖ్యాతి గాంచిన చికిత్స.

జాంబక్ వాడండి.

Zam-Buk

ప్రపంచఖ్యాతిగాంచిన మూలికలతైలము.

ఇందులో జంతువులక్రొవ్వులేదని గ్యారంటీయివ్వబడును.

ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయకన్ వీధి, పి. టి. మద్రాసు.

రు. 10,000 బహుమతి

మా బ్లాక్ - హెయిర్ ఆయిల్ (రిజిస్టర్డు) వాడినచో, వెంట్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లపడి, శాశ్వతంగా నిలచును ఇది మా స్వాయిబిల్ల ప్రసాదింపబడినది. మెదడుకు మంచి బలమిచ్చును. వెంట్రుకలను రాలనీయదు. దృష్టిని పెంపొందించును. మెదడును చల్లపరచును. ఖరీదు బుడ్డి రు. 2-8-0 లు. మూడు బుడ్డి రు 6-8-0 లు. (ప్రత్యేకతాదు).

ఈ మా పేను వ్యాప్తిపరచుటకు ఒక ఫ్యాన్సీ బొమ్మల చేతి గడియారం, ఒక గ్యాగోల్డు వుంగరం ప్రతిబుడ్డితో ఉచితంగా యివ్వదలచినాము.

నోటు:—నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. మూడు బుడ్డీలు (ప్రత్యేక మోతాదు) పోస్టేజి వుచితము. 4 బొమ్మల చేతిగడియారాలు 4 వుంగరాలు ఉచితము, ఆకాశంలో నొందకుండ నేడే వ్రాయుడు, జాబులు యింగ్లీషులో వ్రాయుడు 8 (2.72)

LONDON C. CO., (A. P. M.) P. B. 165, LAHORE.